www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
19.09.2024
సంపుటి:2 సంచిక:325

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక




## డీఎస్పీగా బాక్సర్ నిఖత్ జరీన్ బాధ్యత స్వీకరణ

- ఆ మేరకు జాయినింగ్ ఆర్డర్ను డీజీపీకి అందజేత

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణకు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జాయినింగ్ ఆర్డర్ను డీజీపీకి అందజేశారు. రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్గా నిలిచి కామన్వెల్త్ గేమ్స్లో బంగారు పతకం సాధించారు. ఏషియన్ గేమ్స్లోనూ రతజ పతకం సాధించారు. ఇటీవల జరిగిన ప్యారిస్ ఒలంపిక్స్ లోనూ పాల్గొన్నారు. ఇటీవల తెలంగాణ కేబినెట్ సమావేశంలో నిఖత్ జరీన్కు డీఎస్పీ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ స్పెషల్ పోలీసు విభాగంలో డీఎస్పీగా ఉద్యోగం ఇస్తూ హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తూ నిఖత్ జరీన్ జాయినింగ్ ఆర్డర్ను డీజీపీకి అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.




## చైనా తర్వాత తెలంగాణే

- పెట్టుబడులకు మన రాష్ట్రం స్వర్గధామం
- పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ
- ప్రతి ఏడూ లక్ష మంది ఇంజినీర్లు బయటకు వస్తున్నారు
- వాళ్లందరికీ మెరుగైన శిక్షణ అందిస్తాం ..యువత స్వశక్తితో ఎదగాలి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణకు భారీగా పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా.. ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం (సెప్టెంబర్ 18న) రోజున హైదరాబాద్ మాదాపూర్ శిల్పకళా వేదికలో నూతన ఎంస్ఎంఈ పాలసీ 2024 ఆవిష్కరణ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం పాలసీలు కొనసాగించినప్పుడే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహా రావు చేసిన కృషిని ఎవరూ మరువలేరని కొనియాడారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే.. నూతన ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చిందని పేర్కొన్నారు.పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు

..మిగతా 2 లో

## జమిలీకి మరో ముందడుగు

- కోవింద్ కమిటీ నివేదికకు కేబినెట్ ఆమోదం
- వచ్చే పార్లమెంటు సమావేశాల్లో బిల్లు
- రాజ్యాంగ సవరణలు అవసరం?
- కాంగ్రెస్ మద్దతు లేకుంటే ఆమోదం కష్టమే..
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న హస్తం పార్టీ
- ఈ బిల్లు పాస్ అయితే.. శాసనసభ, పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు



### ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే

ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ విమర్శించింది. జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపిన విషయం విదితమే. దీనిపై ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ స్పందించింది. జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావని పేర్కొంది. కేంద్ర ప్రతిపాదనను అంగీకరించడానికి ఎవరూ సిద్ధపడరని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బీజేపీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. " జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు. కేంద్రం ప్రతిపాదనను ఎవరు అంగీకరించరు. దేశంలోని సమస్యలను పక్కదారి పట్టించేందుకే జమిలి ఎన్నికల ప్రస్తావన తెస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడు ఎన్నిక వస్తే అప్పుడు నిర్వహించాల్సిందే. జమిలి ఎన్నిక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడవదు. జమిలి ఎన్నికను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది" అని ఖర్గే స్పష్టం చేశారు.

- కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

జమిలీ ఎన్నికలు నిర్వహించాలన్న పట్టుదలతో ఉన్న కేంద్రం మరో ముందడుగు వేసింది. ఈ అంశంపై గతంలో నియమించిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కమిటీ నివేదికను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నివేదికను గతంలో రాష్ట్రపతికి కోవింద్ సమర్పించారు. ఇందులో వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానాలకు అనుకూలంగా సిఫారసులు చేశారు. తర్వాత పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశంపై బిల్లు పెట్టి ఆమోదింప చేసుకుంటే.. తర్వాత నుంచి జమిలీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

**జమిలీ ఎన్నికలకు అనుకూలంగా కోవింద్ కమిటీ నివేదిక**

కోవింద్ కమిటీ జమిలీ ఎన్నికలకు అనుకూలంగా కీలక సిఫారసులు చేసినట్లుగా తెలుస్తోంది. కమిటీ ప్రాథమిక నివేదికను మార్చి 15న నివేదికను సమర్పించింది. మూడో సారి అధికారం చేపట్టగానే ప్రధాని మోదీ నూతన ప్రభుత్వానికి నిర్దేశించిన తొలి 100 రోజుల ఎజెండాలో ఇది కూడా భాగమేనని ప్రకటించారు. ఆ ప్రకారం వందరోజుల పాలన ముగుస్తున్న సమయంలో ఈ కమిటీ నివేదికకు ఆమోద ముద్ర వేశారు. ముందుగా లోక్సభ, రాష్ట్రాల శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, అవి పూర్తయిన 100 రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటి సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది.

రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుందన్న నిపుణలు అయితే ఈ జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణల చేయాల్సి ఉంటుందని రాజ్యాగం నిపుణులు చెబుతున్నారు. లోక్సభ, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీలు, మునిసిపాలిటీలకు ఏకకాల ఎన్నికలు, ఏకకాల ఎన్నికల సుస్థిరత, కామన్

..మిగతా 2 లో



## గాడ్సే వారసులు దేశాన్ని కాపాడుతున్నారు

- బీజేపీ నేతలు తప్పుడు కూతలు పెడుతున్నారు
- నరేంద్ర మోడీ తల్లి గురించి మేం మాట్లాడలేమా?
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీజేపి నేతలు రాహుల్ గాంధీ పై వివాదాస్పద వాఖ్యలను నిరసిస్తూ హన్మకొండలోని అంబేద్కర్ జక్షన్ వద్ద వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

..మిగతా 2 లో

## జానీ మాస్టర్పై పోక్సో కేస్

### పరారీలో ఉన్న జానీ మాస్టర్

- పోలీసుల గాలింపు
- బాధితురాలి ఫిర్యాదుతో జీరో ఎఫ్ఐఆర్



**విశాల భారతి,స్టేట్ బ్యూరో**

ప్రముఖ డాన్స్ మాస్టర్ జానీ మాస్టర్పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు అయింది. మైనర్గా ఉన్న సమయంలోనే ముంబయి హోటల్లో తనపై అత్యాచారం చేశారని పోలీసులకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో యాక్ట్ను ఎఫ్ఐఆర్లో యాడ్ చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న జానీ మాస్టర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ గాలింపు చర్యలను పోలీసులు ముమ్మరం చేశారు. జానీ మాస్టర్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఇటీవల ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వేధింపులు 2019 నుంచి ఉన్నాయని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. '2017లో జానీ మాస్టర్ పరిచయం అయ్యారు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరి, అదే ఏడాది ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం అక్కడికి వెళ్లాను. తనతో పాటు మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే మరి డ్యాన్స్ చేయవని బెదిరించాడు. సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని లొంగదీసుకున్నాడు. దీన్ని అవకాశంగా తీసుకుని హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లినప్పుడు పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయాల్లోనూ వ్యానిటీ వ్యాన్లో అసభ్యంగా

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## లైట్ తీస్కో...!

- తీరుమార్చుకోని అధికారులు..
- కొనసాగుతున్న ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్
- చోద్యం చూస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది.. ఉన్నతాధికారుల తీరుపై అనుమానాలు

### చందానగర్ సర్కిల్-21 లో సిబ్బంది ఇష్టారాజ్యం



## బీఆర్ఎస్ పార్టీకి మరో దెబ్బ

- నల్లగొండ పార్టీ ఆఫీస్ కూల్చేయాలని ఆదేశం
- 15 రోజులు డెడ్ లైన్ పెట్టిన సర్కారు
- నిబంధనలకు విరుద్ధంగా నల్లగొండలో బీఆర్ఎస్ కార్యాలయం
- కూల్చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి
- కోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ.. అక్కడ కూడా చుక్కెదురే..

..మిగతా 2 లో

## రేవంత్.. ఈ పాపం ఎవరిది?

- పసిబిడ్డల ప్రాణాలు పోతే పట్టదా?
- ఆస్పత్రిలో పడుకోవడానికి సిద్ధమా?
- ఈ రాష్ట్రానికి తల్లి బిడ్డల న్యాయం చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో నెల రోజుల వ్యవధిలోనే 48 మంది పసి పిల్లలు, 14 మంది బాలింతలు మృతి చెందినట్లు ఓ రిపోర్ట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అధికారిక లెక్కల ప్రకారం ఒక్క ఆగస్టు నెలలోనే గర్భంతో ఉన్న 14 మంది మహిళలు, 48 మంది నవజాత శిశువులు చనిపోయినట్లు ఆ రిపోర్టులో వెల్లడైంది. ఈ విషయం బయటికి పొక్కకుండా తెలంగాణ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుందనే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పసిపిల్లల మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ స్పందించారు. ఎంతో మందికి ప్రాణం పోసిన గాంధీ ఆసుపత్రిలో ఇంతటి విషాదం ఎవరి పాపమని ఆయన ట్విట్టర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఆ పసిబిడ్డల ప్రాణాలకు విలువ లేదా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆ తల్లుల గర్భశోకానికి జవాబు ఉండదా? అని ప్రశ్నించారు. ఏ తప్పూ చేయకపోతే ప్రభుత్వం ఈ లెక్కలను ఎందుకు దాస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. '48 మంది పసి గుడ్డులు.. 14 మంది బాలింత తల్లులు.. ఊహించుకుంటేనే ఒళ్లు జలదరిస్తోంది. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా ? వ్యవస్థలు పనిచేస్తున్నాయా ? ఎంతో మందికి ప్రాణం పోసిన గాంధీ ఆసుపత్రిలో

..మిగతా 2 లో



## కాంగ్రెస్ హరియాణా ఎన్నికల మేనిఫెస్టో విడుదల

- ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టో
- కులగణన చేపడతామని హామీ
- మహిళలకు నెలకు 2 వేలు
- 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్లు
- 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 89 మంది అభ్యర్థులు ప్రకటన

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

హరియాణా శాసనసభ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను ప్రకటించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత సహా కులగణన చేపడతామని హామీ

..మిగతా 2 లో




# చైనా తర్వాత తెలంగాణే

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నామని వివరించారు. స్కిల్ యూనివర్సిటీలో పరిశ్రమలకు ఉపయోగపడే వివిధ కోర్సులు ప్రవేశ పెడుతున్నట్టు పేర్కొన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి దొరుకుతుందని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం లక్ష మంది ఇంజనీర్లు బయటకు వస్తున్నారని.. వాళ్లందరికీ ప్రత్యేక శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా తీర్చిదిద్ది.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పుకొచ్చారు.

కరోనా సృష్టించిన విధ్వంసం తర్వాత.. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మార్పులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు వ్యాపారవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో.. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరి లాంటిదని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణా రాష్ట్రమే బెస్ట్ డెస్టినేషన్ అని రేవంత్ రెడ్డి వివరించారు.

మరోవైపు.. తెలంగాణలో వ్యవసాయ పురోగతి సాధించేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అనేదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతులకు రూ. 2 లక్షల మేరు రుణాలు మాఫీ చేశామని తెలిపారు. కుటుంబంలో కొందరు వ్యవసాయం మీద ఆధార పడితే.. మిగితావాళ్లు విభిన్న రంగాల్లో ఎదగాలని యువతకు రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పరిశ్రమల అభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**మూసీ నది వీక్షణకు అభివృద్ధి**

వ్యవసాయ రంగంలో కూడా యువత ఎదిగే విధంగా ప్రోత్సాహమిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యువతకు వ్యవసాయం, పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టేందుకు తగిన చేయూతనిస్తామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరాకును తలపిస్తోందని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, ఆర్థిక సాయం అందిస్తామన్నారు. మూసీ నది వీక్షణకు పర్యాటకులు ఇతర దేశాల నుంచి వచ్చేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగుపడినట్లు అని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను కూడా ఎంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందడం ద్వారానే రాష్ట్రాలు వృద్ధి చెందుతాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# లైట్ తీసోక్...!



- తీరుమార్చుకోని అధికారులు
- కొనసాగుతున్న ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్
- చోద్యం చూస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది
- ఉన్నతాధికారుల తీరుపై సర్వత్రా అనుమానాలు
- చందానగర్ సర్కిల్-21 లో సిబ్బంది ఇష్టారాజ్యం

శేరిలింగంపల్లి, విశాలభారతి:

సర్వే నెంబర్ ఒకచోట ఉంటే నిర్మాణం మాత్రం మరో చోట వెలుస్తుంది.స్టిల్ట్ ప్లస్ 2 లేదా 3కు పర్మిషన్ తీసుకుంటారు,నిర్మాణం మాత్రం ఐదు అంతస్థులు దాటుతుంది.జీహెచ్ఎంసీ ఇచ్చే అనుమతులకు, కట్టే కట్టడానికి ఎక్కడా పొంతన ఉండదు.అయినా ఇబ్బడి ముబ్బడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తూనే ఉంటాయి.తక్కువ స్థలంలో ఎక్కువ అంతస్థులు ఎలా నిర్మించాలన్నది చందానగర్,సర్కిల్ 21పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను చూస్తే అర్థమవుతుంది.ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తారే తప్పా అక్రమార్కులపై సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోరు.ఇదిగో అదిగో అంటూ మాటలు చెబుతున్నా వాస్తవంలో మాత్రం ఎక్కడా పనిచేస్తున్న దాఖలాలు కానరావు.ఆధారాలు చూపినా అవేమీ పట్టించుకోరు.తమ సర్కిల్ పరిధిలో ఏం జరిగినా ఉలుకూపలుకు ఉండదు. కిందిస్థాయి అధికారుల నుండి మొదలు ఉన్నతస్థాయి ఆఫీసర్ వరకు ఇదేతంతు. జీహెచ్ఎంసీ సిబ్బంది పనితీరుపై రోజుకో ఆరోపణ వస్తున్నా..పూటకో పత్రికలో వార్తలు వెలువడుతున్నా.. సోవాట్ అంటారే కానీ.. ఎక్కడా ఎలాంటి చర్యలు తీసుకోరు.

**ఫిర్యాదులు అందినా పట్టించుకోరు..**

చందానగర్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న ఇల్లీగల్ నిర్మాణాలపై తరచూ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. అవి అక్రమ కట్టడాలని తెలిసినా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేంటి అంటే మాపై రాజకీయ నాయకుల ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో మీకేం తెలుసు..? మా పని చేసుకోనివ్వడం లేదు. మమ్మల్ని ఏం చేయమంటారు. అంటూ ఇటీవల ఓ అధికారి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇంకొన్ని నిర్మాణాలపట్ల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారంలో డీసీ,జెడ్సి కీలక పాత్ర పోషిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అదే విధంగా టీపీఎస్ సిబ్బంది కూడా ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారని, బిల్డింగ్ కు ఇంతా అని రేట్ ఫిక్స్ చేసి వాటాలు వేసుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణంపై ఎవరైనా మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నిస్తే చాలు ఒంటికాలిపై అంతెత్తున లేస్తున్నారు.మీకేందుకంత అత్యుత్సాహం, మీదేం పోతుంది,మీకేమన్నా కావాలా చెప్పండి సెటిల్ చేపిస్తాం..అంటూ జీహెచ్ఎంసీ సిబ్బందే బేరాలు పెట్టిన సందర్భాలు ఉన్నాయంటున్నారు ఫిర్యాదుదారులు.కానీ చర్యలు మాత్రం తీసుకోరు.

గతంలో హాఫీజ్ పేట్ లో ఓ నిర్మాణ దారుడికి మూడు నోటీసులు జారీచేశారు.దాదాపు 8 నెలలు గడుస్తున్నా నేటికి చర్యలు తీసుకోలేదు.అలాగే చందానగర్ సర్కిల్ పరిధిలో పలు నిర్మాణాలకు నోటీసులు జారీ చేసినా నిర్మాణాలు మాత్రం ఆగడం అటుంచితే ఇంకస్తా వేగంగా అక్రమ నిర్మాణాలు పెరిగాయి. త్వరగా పూర్తిచేసి కలర్స్ వేసేయండి అంటూ బిల్డర్లకు ఔట్ సోర్సింగ్ సిబ్బంది,చైన్ మెన్ ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం.

**సర్కిల్ -21 లో ఇద్దరు జలగలు**

చందానగర్ సర్కిల్ 21లో మాదాపూర్, హాఫీజ్ పేట్, డివిజన్లలో వందలాది నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వీటిలో చాలా కట్టడాలు అనుమతికి మించి జరుగుతున్నాయని అధికారులే చెబుతున్నారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ సర్కిల్ లో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది పక్కా కమర్షియల్ అని, ఆయన కనుసన్నల్లోనే ఈ అక్రమకట్టడాలు కొనసాగుతున్నట్లు తోటి సిబ్బంది ముచ్చటించుకుంటున్నారు.ఆయనే అందరినీ మేనేజ్ చేస్తాడని, అతన్ని ఒక్కడిని చూస్తే చాలు మిగతా ఏ సమస్యలు రావన్న పేరుంది. ఇక చైన్ మెన్ కి డబ్బులిస్తే చాలట ఎంత కట్టుకుంటే మనకెందుకు వాడి దగ్గర డబ్బుంది కట్టుకుంటున్నాడు,మీ దగ్గర ఉంటే మీరూ కట్టుకోండని ఓ ఉచిత సలహా కూడా పరేస్తాడట. ఇలా ఈ సర్కిల్ లో పనిచేసే అధికారులు,కింది స్థాయి సిబ్బంది పని విషయంలో కాకుండా అక్రమార్కులతో అంటకాగుతూ వారికి సపోర్ట్ చేయడంలో పోటీపడుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులు మాత్రం ఫుల్ గా నింపుకుంటున్నారన్న ఆరోపణలు బోలేదున్నాయి. సర్కిల్ లో సాగుతున్న ఇల్లీగల్ కట్టడాలపై జోనల్ కమిషనర్లు ఎందుకు చోద్యం చూస్తున్నారన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రోజురోజుకు విమర్శలు వెల్లువెత్తుతున్నా ఉన్నతాస్థాయి అధికారులు పట్టనట్లు ఉండడం వెనక ఏదో మర్మం ఉందన్న అనుమానాలు సామాన్యుల మదిలో మెదులుతున్నాయి.

**గల్లీకో అక్రమ కట్టడం..**

చందానగర్,సర్కిల్లో ప్రతీ కాలనీలో పదుల సంఖ్యలో నిర్మాణాలు సాగుతున్నాయి. అందులో ముఖ్యంగా గోకుల్ ప్లాట్స్,గురుకుల్ ట్రస్ట్ అయ్యప్ప సొసైటీ,సర్వే ఆఫ్ ఇండియా,ఖనామెట్ లలో చాలా వాటికి జీహెచ్ఎంసీ నుండి అనుమతులు లేనివే ఉన్నాయి. నిర్మాణానికి అప్లై చేసినప్పుడు పేర్కొన్నదానికి, కొనసాగుతున్న కట్టడానికి ఎక్కడా పొంతన ఉండదు. స్టిల్ట్ ప్లస్ 2 లేదా 3 అంతస్థుల నిర్మాణానికి అనుమతి ఉంటే కట్టడం మాత్రం ఐదు అంతస్థులు ఉంటుంది. అయినా ఇదేమని ప్రశ్నించరు. ఎవరైనా సదరు నిర్మాణంపై ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చి కూల్చాల్సిన అధికారులు, కంప్లైయింట్ కాపీని బూచిగా చూపించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇందులో సర్కిల్ కిందిస్థాయి సిబ్బంది, ఉన్నతాధికారులు ఒకరికి ఒకరు పోటీపడుతున్నారన్నా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమ నిర్మాణాలపై తరచూ ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈమధ్యకాలంలో కొందరు బిల్డర్లకు, ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేసింది జీహెచ్ఎంసీ. కానీ నేటికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి. మూడుసార్లు నోటీసులు జారీచేసి అక్కడి నుండి ఎలాంటి జవాబు రాకున్నా.. మిన్నకున్న సందర్భాలు ఉన్నాయి అంటే ఏ స్థాయిలో అధికారుల మేనేజ్ సాగుతుందన్నది అర్థం అవుతోంది.



# గాడ్సే వారసులు దేశాన్ని కపాడుతున్నారు

మొదటిపేజీ తరువాయి

చేపట్టారు. ఈ నిరసనకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మనిషికో మాట గొడ్డుకో దెబ్బ, బీజేపీ పార్టీ వాళ్లు.. రాహుల్ గాంధీ కుటుంబం కాలిగొట్టికి కూడా సరిపోరన్నారు. కొందరు వెధవలు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. కుటుంబాలను అవమానించటం తప్ప ఏమి తెలియదు బీజేపీ పార్టీ వాళ్లకి, ఒకవేళ మేము అడుగులాంటే నరేంద్ర మోడీ మీ తల్లి గురించి మీ కుటుంబం గురించి అడగమా అన ఆయన మండిపడ్డారు. వరంగల్ వేదిక ద్వారా గట్టిగా ప్రశ్నిస్తునాం మీ నాయకులు మాటలను మీరు సమర్థిస్తున్నారా.. ఒకవేళ మీరు సమర్థిస్తే బీజేపీ పార్టీ నమారూపాలు లేకుండా పోతదని ఆయన అన్నారు.

అనంతరం.. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మన దేశ దౌర్భాగ్యం ఏమిటంటే ఈ రోజు గాడ్సే వారసులు మన దేశాన్ని పాలిస్తున్నారని, ఈ దేశానికి భవిషత్తు రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని మీ నానమ్మ గతి పడుతుంది అనడం చాలా నేరమని, మోడీ, అమిత్ షా ఎప్పుడైన జైలుకీ పోయారా, కనీసం వాళ్ళ ఇళ్లలో కుక్క ఐనా దేశం కోసం చనిపోయిందా అని ఆయన మండిపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లో ఈ రోజు బీజేపీ తుడిచి పెట్టుక పోతుందని, హర్యానా లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందన్నారు. గాంధీ కుటుంబం అంటే త్యాగాల కుటుంబం అని, 1989 లో రాజీవ్ గాంధీ మీద కుట్ర జరుగుతుంది అని అనుమానం వచ్చి కేంద్రం కీ తెలిపిన భద్రత ఇవ్వకపోవడం వల్లనే మనం రాజీవ్ గాంధీ నీ కోల్పోయామన్నారు.

అంతేకాకుండా..'ప్రజాస్వామ్యం మీద విలువ లేకుండా బీజేపీ వ్యవహరిస్తుంది, గాడ్సే విధానాలను అమలు చేస్తున్న పార్టీ వాళ్ళు తీవ్రవాదులుగా మాట్లాడుతున్నారు. మీ నానమ్మకు పట్టిన గతే పడుతుందనడం ఎంతవరకు సమంజసం. ఇందిరా గాంధీని తీవ్రవాదులు ఎందుకు ప్రాణాలు తీశారు. దేశ భద్రతను కాపాడే ప్రయత్నం చేస్తే తీవ్రవాదులు హతం చేశారు. రాహుల్ గాంధీ అనే వ్యక్తి ఇప్పుడు ఒక శక్తిగా మారారు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే నాయకుకుడు ఆయన. గాంధీ కుటుంబంలో ఎన్నో త్యాగాలు చేశారు. ఇతర రాష్ట్రంలో బిజెపి నేతలు మాట్లాడుతున్న మాటలకు కారణాలు ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్లో బిజెపి తుడిచి పెట్టకపోతుంది. మహారాష్ట్రలో ఏకనాథ శివసేన తుడిచిపెట్టకపోతుంది. హర్యానాలో మరోసారి కాంగ్రెస్ గెలవబోతోంది. ఈ ఓటమికి కారణం తోనే ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారు. త్యాగాలు చేసిన కుటుంబంపై నిందలు మోపుతుంటే చూస్తూ ఊరుకో. తీవ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన గాంధీ కుటుంబంపై బీజేపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. తీవ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబంలోని వాళ్లను తీవ్రవాదులుగా అభివర్ణించడం ఎంతవరకు సమంజసం. మీ ప్రాణాలు తీస్తామని హెచ్చరిస్తున్న పోలీసులు వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.

రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఉందని పలు సంస్థలు ఏజెన్సీలు హెచ్చరిస్తున్న ఆయన భద్రత ఎందుకు పెంచడం లేదు ఇందులో ఏమన్నా కుట్ర ఉందా ఆలోచించాలి. బీ జె పి పార్టీ మాట్లాడితే కులం,మతం అని మాట్లాడుతుంది... ఈ రోజు ప్రజలను అడుగుతున్న మన పిల్లల భవిష్యత్తు మనం కర్బ చేసుకుందామా... ప్రజలు ఇలాంటి వాళ్ళకి బుద్ధి చెప్పాలి, ఇలా మాట్లాడే వారు మనకు వద్దు.. మతం, కులం వాళ్ళ మనకు కుడు రాదు ఏమి రాదు , ప్రజలు గ్రహించాలి...ప్రధాని మోడీని నేను ఈ రోజు అడుగుతున్న మీ నాయకులు ఇలా తీవ్రవాదులుగా మాట్లాడుతుంటే మీరు నిజంగా ప్రజల మనిషి ఐతే.. రాహుల్ గాంధీ మీద తీవ్రవాదులుగా మాట్లాడిన వారి పై కేసు లు పెట్టి జైలు కీ పంపించాలి... వరంగల్ నుండి నాయిని రాజేందర్ రెడ్డి ఆ నాలుగురు పై కేసు పెట్టాలని మనవి చేస్తున్న.. ఆ నలుగురి నీ తక్షణమే జైల్లో పెట్టించాలి' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు

# జనీ మాస్టర్‌పై పోక్సో కేస్

మొదటిపేజీ తరువాయి

ప్రవర్తించేవాడు. ఆయన వేధింపులు భరించలేకే జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశాను. అయినా తన పని చేసుకోకుండా అడ్డు పడుతున్నారు. ఇతర ప్రాజెక్టులు రాకుండా చేస్తున్నారు.' అని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును నార్సింగికి రాయదుర్గం పోలీసులు బదిలీ చేశారు. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్గా పనిచేస్తున్న యువతిపై జరిగిన లైంగిక వేధింపుల ఘటనను తీవ్రమైన చర్యగా భావిస్తున్నామని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి తెలిపారు. ఆ యువతిపై ఐదేళ్లపాటు నరకం చూపించడంతో పాటు వేధింపులు, దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది లవ్ జిహాద్ కేసుగా ఆమె పేర్కొన్నారు. హిందూ అమ్మాయిని ట్రాప్ చేసినట్లుగా స్పష్టంగా ఎఫ్ఐఆర్లో నమోదు చేసినప్పటికీ కేసును నీరుగార్చేందుకు నిందితుడిపై పనికిరాని కేసులు పెట్టడమేంటని ప్రశ్నించారు. ఇంతవరకు నిందితుడిని అరెస్టు చేయక పోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ ఘటనకు కొందరు సినీ ఇండస్ట్రీ పెద్దలతో పాటు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు.

# జమిలీకి మరో ముందడుగు

మొదటిపేజీ తరువాయి

ఎలక్టోరల్ రోల్ కు సంబంధించిన అంశాలతో రాజ్యాంగసవరణ చేయాల్సి ఉంటుంది. జమిలీ ఎన్నికల కోసం అసెంబ్లీల కాల పరిమితి మూడు లేదా ఆరు నెలల కాలవ్యవధిని కుదించాల్సిన లేదా పెంచాల్సిన రాష్ట్రాలు ఉంటాయి. అలాగే ఏ కారణంతో అయినా ప్రభుత్వం పడిపోతే మిగిలినకాలానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించేలా సవరణ చేయాల్సి ఉంది.

**పార్లమెంట్ లో బిల్లు పెట్టిన తర్వాత కీలక పరిణామాలు**

అయితే జమిలీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రాంతీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఉభయసభల్లో ఎన్డీఏకు సాధారణ మెజార్టీనే ఉన్నందున.. రాజ్యాంగ సవరణలు సాధ్యం కాదన్న వాదన వినిపిస్తోంది. ఈ విషయంలో కేంద్రం ఎలాంటి వ్యూహం పాటిస్తుందో కానీ.. రాజ్యాంగసవరణ చేయాల్సిన పరిస్థితి వస్తే.. పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టినప్పటికీ అది కోల్డ్ స్టోరేజీకి వెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే గతంలో మెజార్టీ పార్టీలు సానుకూలత వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ పార్టీతో చర్చలు జరిపి ఏకాభిప్రాయం సాధిస్తే బిల్లు పాసవడం సులభమేనని చెబుతున్నారు.

**జమిలితో ఫెడరలిజానికి నష్టం**
**- ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ**

జమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణ సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రి వర్గం. ఆమోదించింది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన మంత్రివర్గం, రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించింది. అనంతరం జమిలి ఎన్నికలకు ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ జమిలి ఎన్నికల ఆమోదంపై ఎక్స్ వేదికగా స్పందించారు. తాను ఒకే దేశం ఒకే ఎన్నికలను స్థిరంగా వ్యతిరేకించానని అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. ఎందుకంటే ఇది సమస్య కోసం ఒక పరిష్కారమని, ఇది ఫెడరలిజాన్ని నాశనం చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంలో భాగమైన ప్రజాస్వామ్యాన్ని ఇది రాజీ చేస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి షాకు తప్ప ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదని స్పష్టం చేశారు. ఈ అంశం పురపాలక సంఘం, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇది బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం అని ధ్వజమెత్తారు. జమిలి ఎన్నికలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం నేపథ్యంలో దేశానికి ఏకకాల ఎన్నికలు అవసరం కాదని తేల్చి చెప్పారు. తరచుగా ఆవర్తన ఎన్నికలు ప్రజాస్వామ్య జవాబు దారీతనాన్ని మెరుగుపరుస్తాయని ఒవైసీ పేర్కొన్నారు.




# రేవంత్.. ఈ పాపం ఎవరిది?

మొదటిపేజీ తరువాయి

ఇంత విషాదం ఎవరి పాపం ? ఆ పసిబిడ్డల ప్రాణాలకు విలువ లేదా? ఆ తల్లుల గర్భశోకానికి జవాబు ఉండదా ? తప్పు చేయకపోతే సర్కారు ఈ లెక్కలను ఎందుకు దాస్తోంది... ఎందుకు భయపడుతోంది... ఆ తల్లీబిడ్డల ఉసురు మీకు తగలదా..? ఒక్క గాంధీలోనే ఇన్ని మరణాలుంటే.. రాష్ట్రంలో పరిస్థితి ఏంటని ఆలోచిస్తేనే భయంగా ఉంది. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు, డెలివరీ అయితే కేసీఆర్ కిట్లు, సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యతనిస్తూ.. తల్లీబిడ్డలను ఇంటి దగ్గర దిగబెట్టి వచ్చేలా కేసీఆర్ వ్యవస్థలను తయారు చేశారు. అది ఓ పాలకుడిగా ప్రజల బాధ్యతలను తీసుకోవటం. మరీ మన చీఫ్ మినిస్టర్ ఏం చేస్తున్నారో...? పాలన గాలికి వదిలి ప్రచార ఆర్భాటాలు, విగ్రహ రాజకీయాలు చేస్తే ఇలాగే ఉంటది.' అని కేటీఆర్ ఘాటుగా ట్వీట్ చేశారు.

# బీఆర్ఎస్ పార్టీకి మరో దెబ్బ

- నల్లగొండ పార్టీ ఆఫీస్ కూల్చేయాలని ఆదేశం
- 15 రోజులు డెడ్ లైన్ పెట్టిన సర్కారు
- నిబంధనలకు విరుద్ధంగా నల్లగొండలో బీఆర్ఎస్ కార్యాలయం
- కూల్చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి
- కోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ.. అక్కడ కూడా చుక్కెదురే..

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో షాక్ తగిలింది. నల్గొండ కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలని న్యాయస్థానం ఆదేశించింది. పార్టీ నాయకులే కార్యాలయానికి కూల్చివేయాలని.. లేదంటే మున్సిపల్ శాఖ అధికారులు కూల్చేశారని హెచ్చరించింది. పార్టీ ఆఫీసును రెగ్యులర్ చేసేలా మున్సిపల్ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై నేడు విచారణ జరిపిన న్యాయస్థానం.. ఆఫీస్ నిర్మాణం చేయకముందు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి కదా..? అని ప్రశ్నించింది. పార్టీ ఆఫీసు నిర్మించిన తర్వాత ఎలా అనుమతి ఇస్తారని పిటిషనర్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

**ప్రభుత్వం మారటంతో మొదలైన వివాదం..**

నల్గొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై గతకొన్ని రోజులుగా వివాదం నడుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా రూ. కోట్లు వెచ్చించి పార్టీ ఆఫీసును నిర్మించారని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆయన పట్టుబట్టారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామన్న ధీమాతో నిబంధనలు అతిక్రమించి కోట్లు ఖర్చు చేసి బిల్డింగులు కట్టారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే పార్టీ ఆఫీసుల నిర్మాణంపై కోమటిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే వాటిని కూల్చేసి ఆ స్థలంలో ప్రభుత్వ ఆఫీసులు నిర్మిస్తామని చెప్పారు. నాడు చెప్పినట్లుగానే.. అధికారంలోకి రాగానే కూల్చేవేతలకు ఆదేశాలిచ్చారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు హైకోర్టును ఆశ్రయించారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఆగ్రోస్కు చెందిన రెండు ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అనంతరం సీసీఎల్ఏ నుంచి కేవలం రూ.3.50 లక్షలకే పార్టీ ఆఫీసుకు ఆ భూములను కట్టబెట్టింది. నల్గొండహైదరాబాద్ రోడ్డు పక్కనే, పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ స్థలం విలువ వంద కోట్లు ఉంటుందని అంచనా. అయితే బిల్డింగ్‌ను పూర్తిగా నిర్మించినా.. ప్రారంభానికి మాత్రం నోచుకోలేదు. ప్రారంభం చేయాల్సిన సమయానికే ఎన్నికలు రావటం, ప్రభుత్వం మారటంతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి కూల్చివేతలకు ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. తాజాగా న్యాయస్థానంలో చుక్కెదురైంది. అనుమతి లేకుండా నిర్మించిన పార్టీ ఆఫీసును కూల్చేయాలని న్యాయస్థానం ఆదేశించింది

# కాంగ్రెస్ హరియాణా ఎన్నికల మేనిఫెస్టో విడుదల

మొదటిపేజీ తరువాయి

ఇచ్చింది. క్రీమీలేయర్‌ను ప్రస్తుతమున్న రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని తెలిపింది. సాత్ వాదే పక్కే ఇరాదే పేరుతో ఏడు గ్యారంటీలను దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా విడుదల చేశారు. 18 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న మహిళలకు నెలకు 2 వేల రూపాయలతో పాటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్లను ఇస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు 6 వేల రూపాయల పింఛన్ ఇస్తామని ప్రకటించింది. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సహా కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు వైద్య చికిత్సను ఉచితంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. ఇల్లు లేని పేదలకు ఒక్కో కుటుంబానికి 100 చదరపు గజాల స్థలం, నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు ఇస్తామని తెలిపింది. అయితే తాము హామీలను తప్పక అమలు చేస్తామని ఖర్గే తెలిపారు. అందుకే సాత్ వాదే పక్కే ఇరాదే అని పేరు పెట్టామని చెప్పారు. మరోవైపు, 90 అసెంబ్లీ స్థానాలు ఉన్న హరియాణా అసెంబ్లీకి కాంగ్రెస్ 89 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఒక స్థానాన్ని మాత్రం సీపీఎంకు వదిలిపెట్టింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రముఖ నేతల వారసులకు టికెట్లు ఇచ్చింది. పార్టీ ఎంపీ రణ్‌దీప్ సూర్జేవాలా కుమారుడు ఆదిత్య సూర్జేవాలాను ఖైతాల్ నుంచి పోటీలోకి దింపింది. మాజీ ముఖ్యమంత్రి బన్సీలాల్ మనవడు అనిరుధ్ చౌధరీ, తోషమ్ నుంచి పోటీ చేయనున్నారు. రేవారీ ఎమ్మెల్యే చిరంజీవ్ రావుకు మరోసారి టికెట్ దక్కింది. ఆయన పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అజయ్ సింగ్ యాదవ్ కుమారుడు. మాజీ కేంద్రమంత్రి బీరేందర్ సింగ్ కుమారుడు బ్రిజేంద్ర సింగ్‌కు ఉచానాకలాన్ నుంచి టికెట్ ఇచ్చింది. ఆ స్థానంలో హరియాణా మాజీ ఉపముఖ్యమంత్రి, జేజేపీ చీఫ్, ఎమ్మెల్యే దుష్యంత్ చౌతాలాతో పోటీ పడనున్నారు. పంచకుల నుంచి మాజీ ముఖ్యమంత్రి భజన్‌లాల్ బిష్ణోయ్ పెద్ద కుమారుడు చందర్ మోహన్, కలాయత్ నుంచి హిస్సార్ ఎంపీ జైప్రకాశ్ తనయుడు వికాస్ బరిలో ఉన్నారు. ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ జులానా అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నారు.



# బీజేపీ దిష్టిబొమ్మ దహనం

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** NSUI ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ లో బీజేపీ నేత దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఎన్ఎస్ యుఐ ఓయూ అధ్యక్షుడు మేడ శ్రీను మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ప్రభుత్వాన్ని నడపాల్సిన బీజేపీ పార్టీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా చట్టాలను గౌరవించకుండా రాహుల్ గాంధీ పైన ఇలాంటి వాక్యాలు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రజల పక్షాన పని చేయాల్సినటువంటి ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభుత్వ కార్యక్రమాలు పైన ఎప్పటికప్పుడు ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారి దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని చట్టసభల్లో ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తున్నటువంటి రాహుల్ గాంధీపై ప్రజాదారణ చూసి ఓర్వలేక బిజెపి నాయకులు రౌడీల కంటే దారుణంగా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వీరి బెదిరింపులకి ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం బ్రతికి ఉన్నదని విద్యార్థులుగా మేము నమ్ముతూ ఇలాంటి వాక్యాలు చేసిన వారి పైన సుప్రీంకోర్టు సుమోటోగా కేసు తీసుకొని వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వికాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్, వెంకట్ ముదిరాజ్ , మోహన్ , శంకర్ , అభిలాష్ , సురేష్ , ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఆధారాలు ఉంటే చూపండి .. చర్చకు మేము సిద్ధం

- తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు పెడతాం
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తుంది
- నల్ల శ్రీరాములు
- దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
- విజయెందర్
- ఝాన్సిరెడ్డి వ్యక్తిగత సలహాదారులు



**దేవరుప్పుల,విశాలభారతి:** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,నల్ల శ్రీరాములు, ఝాన్సిరెడ్డి వ్యక్తిగత సలహాదారుడు విజయెందర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కిడ్నాప్లకు, వసూళ్లకు పాల్పడుతున్నారని అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా మా నాయకురాలు పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
అసలు ఆధారాలతో ఏ ఒక్కటీ చూపెట్టిన దాఖలు ఇప్పటివరకు లేవని,ఇసుక దందా,భూకబ్జాలు చేసింది మీరని,మేము ఆధారాలతో నిరూపిస్తామని,గత ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణ,అక్రమ మైనింగ్ పాల్పడితే ఇప్పుడు మా నాయకురాలు ప్రజలపక్షాన నిలబడి వారి ఆదేశాల మేరకు అక్రమ ఇసుకకు,మైనింగ్ కు బ్రేకులు వేశామని,మా నాయకురాలు ప్రజాసేవకే పాటుపడుతుందని అన్నారు. మీలాగా దోచుకోవడానికి దాచుకోవడానికి రాలేదని,ఇప్పటికైనా మా మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తుందని అన్నారు.
మీదగ్గర ఆధారాలు ఉంటే రండి మేము చర్చలకు సిద్ధంగాఉన్నామని,అంతేగానీ ఎలాంటి ఆధారాలు లేకుండా మాపై తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు పెడతామని, పాలకుర్తి నియోజక వర్గంలో అభివృద్ధి చేయడంలో మా నాయకురాలు ముందుంటారని,అసెంబ్లీలో పాలకుర్తి నియోజక వర్గం గురించి అసెంబ్లీలో మాట్లాడింది మా నాయకురాలు అని,ఏనాడైనా మీ నాయకుడు ఒక్కసారైనా మాట్లాడిండా?అది మీరు గమనించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, ఉప్పుల సురేష్ బాబు, ఎస్సీ,ఎస్టీ,బిసి మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,నాయకులు ఓడపెల్లి రవీందర్,మహ్మద్ రసూల్,బోనగిరి యకశ్వామి,దౌపాటి రవి,రాజేందర్,దేవా నాయక్,తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి, నీలిమ మెడికల్ కాలేజీల డీమ్డ్ యూనివర్సిటీ హోదా రద్దు చేయాలి

**టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హరీష్ గౌడ్**



**హైదరాబాద్, విశాలభారతి:** రాష్ట్రంలోని మల్లారెడ్డి, నీలిమ మిగతా మూడు ప్రైవేట్ మెడికల్ కాలేజీల డీమ్డ్ హోదాను రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి సమాఖ్య (టీవీఎస్)రాష్ట్ర అధ్యక్షుడు హరీష్ గౌడ్ అన్నారు. కాళోజి యూనివర్సిటీ, ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రత్యేక కేటగిరి కింద డీమ్డ్ టు యూనివర్సిటీ హోదాను యుజిసి ఇవ్వడం వల్ల రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల మెరిట్ విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. 60 వేలు ఉండాల్సిన కన్వీనర్ ఫీజు 1819 లక్షలకు చేరుతుందని, స్థానిక కోట అనేది లేకుండా పోతుందని మేనేజ్మెంట్ కోటాలో 85 శాతం లోకల్ ఇవ్వాల్సి ఉండగా ఇప్పుడు మొత్తం ఎవరినైనా తీసుకునే విధంగా యుజిసి మల్లారెడ్డి మెడికల్ కాలేజీకి వెసులుబాటు కల్పించడం మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కెఎన్ ఆర్ హెల్త్ యూనివర్సిటీ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి డీమ్డ్ హోదాను రద్దు చేసే వరకు ప్రయత్నం చేయాలని, యూజీసీ ఏకపక్ష నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ఉండాలని యూజీసీని అన్నారు. రద్దు చేయకపోతే ఢిల్లీలోని యూజీసీ కార్యాలయం ముందు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ధర్నాకు దిగుతామని హెచ్చరించాడు.



# విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకోండి

- 938 రూపాయలకే విద్యుత్ మీటర్ సౌకర్యం అందిస్తున్నాం
- సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ

**పినపాక, విశాలభారతి:** గృహాలకు విద్యుత్ సౌకర్యం లేని వినియోగదారులు విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ కావ్య తెలియజేశారు. బుధవారం ఏఈ కావ్య ఆదేశాల మేరకు పినపాక మండలం తొక్కడం గ్రామపంచాయతీ పరిధిలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, జేఎల్ఎం విష్ణుమూర్తి, జానంపేట పరిధిలో లైన్ ఇన్స్పెక్టర్ అహ్మద్, అశోక్ నూతన విద్యుత్ మీటర్లకు దరఖాస్తులను స్వీకరించారు. వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లుగా ఏఈ కావ్య తెలిపారు. 938 రూపాయలు విద్యుత్ శాఖ సిబ్బందికి చెల్లించి వెంటనే రసీదులు పొందాలని సూచించారు. ఇంటి పన్ను రసీదు తో పాటు సెక్రటరీ ఎన్వోసీ,రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో సిబ్బందికి సిబ్బందికి అందజేయాలని కోరారు. ఈనెల చివరి వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న వారికి రెండు రోజుల్లో విద్యుత్ మీటర్లు సైతం అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ వీరారెడ్డి, సిబ్బంది జావీద్, నాగరాజు, మురళీకృష్ణ, కామేశ్వరరావు, రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలి

**- పినపాక ఎంపీడీవో రామకృష్ణ**



**పినపాక , విశాలభారతి:** గ్రామ పంచాయతీల పరిధిలో మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ సూచించారు. బుధవారం ఆయన పినపాక మండలంలో పలు గ్రామపంచాయతీలలో ఏపీవో పర్యటించి అక్కడ నర్సరీలను పరిశీలించారు. మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలన్నారు. ప్రతి పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఔషధ మొక్కలతో పాటు కూరగాయలు పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.



# ఎకో బ్రిక్స్ తయారీతో పర్యావరణాన్ని కాపాడుకుందాం

**ఎంపీఓ వెంకటేశ్వరరావు**

**పినపాక , విశాలభారతి:** ప్లాస్టిక్ కాలుష్యం అనేది మన సమాజాన్ని పీడిస్తున్న అత్యంత హానికరమైన కాలుష్య రకాల్లో ఒకటని ప్లాస్టిక్‌లను సరిగ్గా పారవేయకపోవడం దానిని మరింత తీవ్రతరం చేస్తోందని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఏకో బ్రిక్స్ తయారీని పరిశీలించి ఎకో బ్రిక్స్ ఉపయోగాలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వ్యర్థ ప్లాస్టిక్ బాటిల్లను ఉపయోగించి దానిలో ప్లాస్టిక్ వ్యర్థాలను కూర్చుతూ ఎకో బ్రిక్స్ తయారు చేస్తున్నట్లుగా తెలిపారు. వీటిని బిల్డింగ్ బ్లాక్‌లు, నిర్మాణాలకు ఉపయోగించవచ్చన్నారు. తద్వారా సీసాలు చెత్తాచెదారం నుండి తగ్గుతాయని ఈ కార్యక్రమంలో భాగంగా జానంపేట గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికుల సహాయంతో 100 బాటిళ్లలో ప్లాస్టిక్ వ్యర్థాలను నింపారన్నారు. గ్రామంలోని దాదాపు 30 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను పర్యావరణ ఇటుకలను రూపొందించడానికి అన్ని గ్రామ పంచాయతీలలో ఎక్కువ బ్రిక్స్ తయారు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు రహీం, జైపాల్ రెడ్డి, ఆదినారాయణ, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



# సహకార వ్యవస్థ విస్తరణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు

**పెద్దపల్లి, విశాల భారతి:** కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో స్కాలింగ్ అప్ కోఆపరేటివ్స్ అవగాహన సదస్సులు పెద్దపల్లి జిల్లా నుంచి ప్రారంభించినట్లు,ఈ కార్యక్రమాల వివరాలు,ఉద్దేశ్యాలు కె. శ్రీహర్ష జిల్లా కలెక్టర్ కి వివరించినట్లు డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.ఈ అవగాహనా సదస్సులు ద్వారా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు పై అవగాహన కల్పించటం జరుగుతుందని, గ్రామీణ సహకార సంఘములను బహుళార్ధ ప్రయోజనాలు కలిగిన వ్యవస్థగా తీర్చి దిద్దటానికి అనువుగాను, స్వంత ఆర్ధిక నిధులను పెంపుందించుకునే విధంగాను, కంప్యూటరీకరణ ద్వారా జవాబుదరీతనం, పారదర్శకత పెరిగి సభ్యుల భాగస్వామ్యం పెరుగుతుంది అని డాక్టర్ శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రార్ వారి మార్గ దర్శకత్వంలో నిర్వహించడం జరుగుతుందని సమన్వయ కర్త శ్రీనివాస్ వివరించారు.



# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

- అభివృద్ధి పనులపై కలెక్టర్ తో మాట్లాడిన ఎమ్మెల్యే సామేలు

**శాలిగౌరారం, విశాలభారతి:** గురజాల గ్రామంలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గురజాల గ్రామం నుంచి బతుకమ్మ కుంట వరకు సిసి రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా వెంటనే కలెక్టరు కు ఫోన్ చేసి సిసి రోడ్డుకు ప్రణాళికలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామంలో కరెంట్ లైన్ మెన్ లేరని ప్రజలు కోరగా ఎస్ ఈ కి ఫోన్ చేసి విద్యుత్ సమస్య లు పరిష్కారం చేయాలని ఫోన్ లో కోరారు. శాలిగౌరారం మండలంలో ఆసీఫ్ నగర్ కాల్వ ద్వారా సాగునీటిని అందిస్తున్నాం. చెరువులు కుంటలను నింపుతున్నమన్నారు. గురజాల నుండి చిత్తలూర్ వరకు రోడ్డు మరమ్మతులు పనులను చేయిస్తాము. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని,పిల్లలను డ్రగ్స్ ,మద్యం వైపు వెళ్లకుండా ఉన్నత చదువులు చదివించాలన్నారు. బతుకమ్మ కుంటాకు, శివలయానికీ సిసి రోడ్డును వెయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబొయిన సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య, మాజీ సర్పం



# టి పిసిసి అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

- ఘనంగా సత్కరించిన మాజీ ఎమ్మెల్సీ
- పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే



**వరంగల్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర నూతన టిపిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవి భాద్యతలు స్వీకరించి మొట్టమొదటి సారిగా వరంగల్ నగరానికి విచ్చేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శ్రీ భద్రకాళి దేవస్థానంలో వారికి ఘజమాల వేసి ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండా మురళీధర్ రావు ఆయనను పట్టు శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించడం జరిగింది. తదనంతరం చిప్ప వెంకటేశ్వర్లు నేత TPCC చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యం లో అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూలు దండతో సన్మానించి వరంగల్ కొత్తవాడలో నేతన్నలు తయారు చేసినటువంటి చేనేత కార్పెట్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్, మడిపెల్లి కృష్ణ గౌడ్, ఎండి అయూబ్, కొత్తపల్లి శ్రీనివాస్, కోడెం శివ, దాసరి రాజశేఖర్, చిలుక శ్రీధర్, కాంగ్రెస్ నేతలు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొనడం జరిగింది.



# విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలి

**ఎస్ఐ రాజ్ కుమార్**

**పినపాక, విశాలభారతి:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. పినపాక మండలం జానంపేట గ్రామంలో రెండవ రోజు జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం అక్కడ జరుగుతున్న క్రీడలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ,క్రీడల్లో రాణించి దేశ ఔన్నత్యానికి పాటుపడాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పేరం వెంకటేశ్వర్లు, అత్తె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రమాకాంత్ శర్మ



**చింతపల్లి, విశాల భారతి:** చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి నూతనంగా టీం. డిటీ. సి.ఎస్ లో యాదాద్రి భువనగిరిలో విధులు నిర్వహించి నేడు చింతపల్లి మండలానికి తాసిల్దారుగా కె. రామా కాంత విచ్చేసి గురువారం చింతపల్లి తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన విజయ్ కుమార్ హైదరాబాదులో జరుగుతున్న హైడ్రా కు ప్రత్యేక అధికారిగా వెల్లడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన నూతన తాసిల్దార్ కే రమాకాంత్ కు కార్యాలయ సిబ్బంది, పాత్రికేయ మిత్రులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, వారికి ఘనంగా అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



# గోపినగర్ బజరంగ్ యూత్ గణపతి లడ్డు వేలం

- **రూ 3,16,000 దక్కించున్న సిరిపురం పద్మావతిచారి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి గోపిన గర్ లో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో చింతకింది సాయి కిరణ్ గౌడ్,చెనోజు సాయిచారి,అందికేరి మహేష్ గౌడ్, సాయియాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో భాగంగా నిమర్జన ఉత్సాహనికి ముఖ్య అతిధిలుగా చింతకింది గోవర్ధన్ గౌడ్,పుట్ట వినయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. వినాయక నిమర్జనం ఉత్సాహం సాగింది.చిన్నారులు, యువతీ, యువకులు,స్థానికులు నృత్యాలతో కొలహాలంగా సందడి చేశారు. వినాయక ఉత్సవాలు పదకొండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో భజన అన్నదాన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. విశేష పూజలందుకున్న వినాయకుడు,లడ్డును బుధవారం వేలం పాట నిర్వహించారు.వేలంలో గణేషుడు లడ్డును రూ.3,16,000 లకు పద్మావతి చారి దక్కించున్నారు.ఈ కార్యక్రమంలో చింతకింది ప్రభాకర్ గౌడ్,పవన్ గౌడ్ ,రమేష్,సందీప్ గౌడ్, నవీన్ చారి,రాదాకృష్ణ చారి,గోపి చారి, సుమన్, నవీన్ గౌడ్,,విను,బాను, బన్నీ,అనిల్, తదితరులు పాల్గొన్నారు.





# ఎల్. బి నగర్ నియోజకవర్గం రింగ్గు రోడ్డు చౌరస్తాలో సంజయ్ గైక్వాడ్ దిష్టి బొమ్మను దహనం

**ఎల్బీనగర్, విశాలభారతి:**లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ పై మహారాష్ట్ర షిండే గ్రూప్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు రాహుల్ గాంధీ నాలుక కట్ చేసి తీసుకువస్తే 11 లక్షల రూపాయలు రివార్డ్ ఇస్తాఅంటూ చేసిన అనుచిత వ్యాఖ్య లకు నిరసన గా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్. బి నగర్ నియోజకవర్గం రింగ్గు రోడ్డు చౌరస్తాలో సంజయ్ గైక్వాడ్ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.ఈ దేశంలో రిజర్వేషన్లు లేకుండా చెయ్యాలి అని చూస్తున్న బిజెపి పార్టీ, అనుబంధ కూటమి పార్టీలు ఇప్పుడు కావాలని రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో చేసిన వాక్యాలను, బీజేపీ ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.రాహుల్ గాంధీ భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 50% కన్నా రిజర్వేషన్ లు ఎక్కువ ఇస్తామని చెప్పారు.తను చేసిన వాక్యాలను ఇతర పార్టీవాళ్ళు కావాలని తప్పుగా వక్రీకరించి చూపిస్తున్నారు అని అన్నారు.కానీ బిజెపి మిత్రపక్షం అయన మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే గైక్వాడ్ ని అడ్డం పెట్టుకొని కావాలని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారు...ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సంజయ్ గైక్వాడ్ ను తక్షణమే శిక్షించాలి అని జక్కిడి శివ చరణ్ రెడ్డి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ,సామిడి చరణ్,కళ్లెం నర్సింహ రెడ్డి, మహేందర్, పృథ్వీరాజ్ శ్యామల్ రెడ్డి,సతీష్ రెడ్డి, విటల్ రెడ్డి,బుంగరాజ్ ,ఇరిగి రమేష్, చర్ల రమేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో హయత్ నగర్ పాత ఊరిలో సీసీ రోడ్ల నిర్మాణం

- **కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి హయత్ నగర్ పాత గ్రామంలో సీసీ రోడ్ లెవెల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పాత గ్రామం లో సీసీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించారని అధికారులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీ ఈ దామోదర్ , ఏఈ హేము నాయక్ , వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ , బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప ,నరేష్ , ప్రేమ్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు..




# నేషనల్ స్ట్రిట్ వెండర్ 21 రాష్ట్రాల అధ్యక్షుల సమావేశం

- **పాల్గొన్న తెలంగాణ హకర్స్ వెండర్స్ యూనియన్ అధ్యకులు టి.సతీష్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** వీధి వ్యాపారులపై అధికారుల విపరీత దాడులతో ఆర్థికంగా తీవ్ర నష్టం కలుగుతోందని తెలంగాణ హకార్స్,వెండర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టీ.సతీష్ ఆరోపించారు. ఈ మేరకు నేషనల్ స్ట్రిట్ వెండర్ 21 రాష్ట్రాల అధ్యక్షుల సమావేశం ఉత్తర్ ప్రదేశ్ వారణాసిలోని ప్రతాప్ ప్యాలెస్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఆ రాష్ట్ర మంత్రి ప్రమోద్ కుమార్ నిఘం,అన్ని రాష్ట్రాల వీధి వ్యాపారుల ట్రెడ్ యునియన్ అధ్యక్షులతో పాటు తెలంగాణ నుంచి టి.సతీష్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి వ్యాపారుల చట్టం ఉన్నా కూడా దేశ వ్యాప్తంగా వీధి వ్యాపారుల మీద జరుగుతున్న ప్రభుత్వ అధికారుల దాడుల వల్ల ఆత్మగౌరవంతో బతికే దారిద్రరేఖకు దిగువనున్న నిరుపేదలు వారి జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. కుటుంభ బాధ్యతలు,అప్పులు తీర్చలేక మానసికంగా కృంగిపోయి బ్రతుకు తెరువు లేకుండా పోవడంతో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వానికి దేశ వ్యాప్తంగా వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి తెలియచేయాలని ఒక సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా వీధి వ్యాపారుల హక్కుల కోసం పోరాడడానికి కార్యాచరణ రూపొందించి ముందు కెళ్ళలని తీర్మానం చేశారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం



**ఆర్మూర్, విశాల భారతి** గణేష్ నిమజ్జనం ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా చేశారు. నందిపేట్ మండలం ఉమ్మేడ బ్రిడ్జి వద్దకు బుధవారం భారీ ఎత్తున గణనాథులను తీసుకువచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి మంగళవారం అర్ధరాత్రి వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఉదయం నుండి బ్రిడ్జి వద్దకు చేరుకున్నాయి. గణపతి బప్పా మోరియా అంటూ, డీజే సౌండ్ లతో యువకులు సందడి చేశారు. అనంతరం పోలీసులు పెద్ద విగ్రహాలను బాసరకు తరలించకుండా సేజ్ వద్ద బందోబస్తు నిర్వహించారు. పోలీస్ శాఖ, రెవెన్యూ , ట్రాన్స్కో,ఫైర్, పంచాయతీరాజ్ ,పిషరిష్ తదితర శాఖలన్ని సమన్వయం తో పగడ్బందీగా విధులు నిర్వహించారు. నిమజ్జనం జరిగే చోట గజ ఈతగాళ్లను నియమించారు. గురువారం ఉదయం వరకు నిమజ్జనం కొనసాగవచ్చని తెలుస్తోంది. నందిపేట్ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై హరిబాబు, తాసిల్దార్ ఆనంద్ కుమార్ అక్కడే ఉండి విధులు నిర్వహిస్తు, నిమజ్జనాన్ని పరిశీలిస్తున్నారు.

# 2లక్షల ఇరవై వేలకు లడ్డు కొన్న సూర్యచంద్రరావు



**కూకట్ పల్లి, విశాలభారతి :**శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ చక్రధర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవిత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి లడ్డును వేలం పాట నిర్వహించారు. వినాయక లడ్డు వేలం పాటలో కాలనీవాసులు నడుమ వేలంపాట ఉత్కంఠ భరితంగా కొనసాగింది, స్వామివారి లడ్డుని కైవసం చేసుకోవడానికి కాలనీవాసులు పోటీపడ్డారు.ఇందులో భాగంగా సూర్యచంద్రరావు రెండు లక్షల ఇరవై వేలకు స్వామి లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చక్రధర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై. ప్రసాదరావు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ**

**పటాన్ చెరు,విశాలభారతి:**రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 35 వేల మంది లబ్ధిదారులకు సబ్సిడీ అందించడం జరుగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, ప్రత్యేక అధికారి దేవూజ, ఎమ్మార్వో రంగారావు, ఎంపీడీవో యాదగిరి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.





# పోచారం గణేష్ లడ్డూను దక్కించుకున్న తలారి నగేష్

- **వేలం పాటలో రూ.4.20 లక్షలు పలికిన లడ్డూ**
- **ఘనంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు**

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు మండలం పోచారం గ్రామంలో శ్రీ రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 25వ వార్షికోత్సవ గణనాథుని నవరాత్రోత్సవాలు ఘనంగా ముగిశాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో, సంబరంగా నిర్వహించారు. వినాయకుని లడ్డు కోసం నిర్వహించిన వేలం పాటలో రూ. 4.20 లక్షలకు లడ్డూ ధర పలికింది. తలారి నగేష్ వేలం పాటలో లంబోదరుడి లడ్డును దక్కించుకున్నారు. వినాయకుని లడ్డూను సొంతం చేసుకున్న తలారి నగేష్ కు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గణనాథుడి లడ్డూ ప్రసాదం తనకు దక్కడం తన అదృష్టం అని తలారి నగేష్ సంతోషం వ్యక్తం చేశారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఎంజెఆర్



**కల్వకుర్తి, విశాల భారతి** ఊరుకొండ మండలం మాదారం గ్రామానికి చెందిన ఇంద్రకంటి స్వామి మల్లయ్య గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. స్థానిక బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా కబ్బడికరాటే అసోసియేషన్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి స్పందించి తక్షణ సహాయంగా రూ. 5వేలు ఆర్థిక సహాయం సమకూర్చారు. అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. బిజెపి నాయకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.



# 15 కోట్లతో అమీన్ పూర్‌వాణి నగర్ రహదారి నిర్మాణ పనులు

- **మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి :** 15 కోట్ల రూపాయల నిధులతో అమీన్ పూర్ నుండి వాణి నగర్ వరకు నూతన రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయితే..అమీన్ పూర్ నుండి వాణి నగర్ మీదుగా ఆర్టీసీ కాలనీ, పిజిఆర్ కాలనీ, మాధవపూర్ హిల్స్ తదితర కాలనీలకు నేరుగా రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు శేఖర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

**వినాయకులను దర్శించుకున్న చైర్మన్ టీపీఆర్..**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి ప్రారంభించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ,కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు శేఖర్, ప్రకాష్ పాల్గొన్నారు.




# టాస్క్ సిఓఓగా సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**కల్వకుర్తి, విశాల భారతి** టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. టాస్క్ సి ఓ ఓ గా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా టాస్క్ కార్యాలయంలో టాస్క్ సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హా చేతుల మీదుగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. తెలంగాణలో నిరుద్యోగ నిర్మూలనకు టాస్క్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. తన మీద నమ్మకంతో అప్పగించిన టాస్క్ సి.ఓ.ఓ.బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా.. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తన వంతుగా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేస్తానని సుంకిరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డితో పాటు కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఎన్ఎబిహెచ్ చేతులు మీదుగా రాందేవ్ హాస్పిటల్ కి రజత గుర్తింపు

**కూకట్ పల్లి,విశాలభారతి:**నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అనే అరుదైన గుర్తింపు రావడం రాందేవ్ రావ్ హాస్పిటల్ కి ఇండియా లోనీ మొదటి వంద హాస్పిటల్ల్స్ లో ప్రముఖ రాందేవ్ హాస్పిటల్ ఇంతటి అరుదైన గుర్తింపును పొందడం ఎంతో గర్వించ తగిన విషయమని హాస్పటల్ యాజమాన్యమైన విక్రమ్ దేవ్ రావు మీరా రావు,అపర్ణ,ప్రశాంత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్స్ సీఈవో యోబు మాట్లాడుతూ ఇంతటి అరుదైన గుర్తింపును పొందటానికి సహకరించినటువంటి హాస్పటల్ యాజమాన్యానికి ముఖ్యం గా క్వాలిటీ కంట్రోల్ టీం జనరల్ మేనేజర్ శ్రీ క్రాంతికుమార్కి, భారతి కి, ఐటీ సర్వీసెస్ మేనేజర్ శ్రీ రవీందర్కి, గోపి కృష్ణ కి, ఉమశంకర్కి ఆసుపత్రి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ లోనే మొదటి నాలుగు హాస్పిటల్స్ లో అరుదైన స్థానం సాధించిన రాందేవ్ రావ్ హాస్పిటల్ కు దక్కిందన్నారు. ఢిల్లీలో ఎన్ ఏ బి హెచ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి, ఎం ఏ బి హెచ్ సీఈవో క్రాంతి కుమార్ చేతులు మీదుగా ఈ అరుదైన గౌరవం ఆనందాన్ని వ్యక్తం చేశారు హాస్పిటల్ సిబ్బంది.

## జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ రాష్ట్ర

# కార్యవర్గ సభ్యుడిగా మారుతి ప్రకాష్



**చిగురుమామిడి, విశాల భారతి** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే, ఐజేయు) సంఘానికి అనుబంధ కమిటీ అయిన జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన మారుతి ప్రకాష్ నియామకం అయ్యారు. హైదరాబాదు లోని టియుడ బ్ల్యూ జె ఐజెయు రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు కే విరహత్ అలీ మారుతి ప్రకాష్ పేరును ప్రతిపాదించగా, కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. తన నియామకానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ కు ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులు ప్రకాష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటర్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలుంటే చెప్పండి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపాలనిరంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 13వ తేదీన ప్రచురించడం జరిగిందని, ఓటర్ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందనితెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు, అదే విధంగా మార్పులు ఏమైన ఉంటే తెలుపుటకు ఈ రోజు జిల్లా స్థాయిలో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ నెల 19వ గురువారం మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడంజరుగుతుందని తెలిపారు. ఈ నెల 19వ తేదీన జరిగే మండల స్థాయిలో రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశంలో తమ అభ్యంతరాలను అందజేయవచ్చని అన్నారు. ఈనెల 26న అభ్యంతరాలను డిస్పోజ్ చేయడం, ఈ నెల 28న ఫైనల్ ఓటర్ జాబితానుప్రచురించడం జరుగుతుందని తెలిపారు.గ్రామాలలో నివసించని వారి పేర్లు,వివాహం చేసుకొని వెళ్ళిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, ఒకే కుటుంబంలో ఉండే వారి పేర్లను ఒకే వార్డులో ఉండేలా జాబితా తయారు చేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరడం జరిగినది. అందుకు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, మీరు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొనిఫైనల్ ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, భారతీయ జనతా పార్టీ నుండి జిల్లా అధ్యక్షులు బొక్కనర్సింహా రెడ్డి, జిల్లా నాయకులు బోసుపల్లి ప్రతాప్, దొండ రమణ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నుండి నిట్టూ జగదీష్, సిపిఎం నుండి పగడాల యాదయ్య, బి.సామేల్, తదితరులు పాల్గొన్నారు.



# సుందరగిరిలో ఓపెన్ జిమ్ నిర్మాణం కోసం భూమి పూజ

- ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి

**చిగురుమామిడి, విశాల భారతి** ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ లను ప్రభుత్వం నిర్మిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో 5లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ కు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ నిరంజన్ కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దె లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 9గ్రామాలకు ఒక్కో గ్రామానికి 5లక్షల రూపాయలను ఓపెన్ జిమ్ ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు వివరించారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే గ్రామాల అభివృద్ధికి అనేక నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఓపెన్ జిమ్ లను మంజూరు చేసిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులుధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మంజుల,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మాజీ ఎంపీటీసీలు మెడబోయిన తిరుపతి, కాశబోయిన నరసయ్య, స్పోర్ట్స్ కమిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెన్న రాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, మడక కృష్ణ, కొడముంజ మహేందర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోయిని వేణు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంగన్వాడి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు

**ధర్పల్లి విశాల భారతి:** తీవ్రలోప పోషణ, అతి తీవ్ర లోపు పోషణ గల పిల్లలకు ధర్పల్లి ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులచే అంగన్వాడి సెంటర్లో ఉండే తీవ్రలోప పోషణ, అతి తీవ్ర లోపు పోషణ గల పిల్లలను డాక్టర్ సుశాంత్ రెడ్డి, మౌనిక ఆధ్వర్యంలో పోషణ అభియాన్ లో భాగంగా ప్రతి ఒక్క పిల్లలను ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో వీరికి డాక్టర్ చే స్క్రీనింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బుజ్జి,వైద్యులు డాక్టర్ సుశాంత్ రెడ్డి ,మౌనిక ,సిబ్బంది పద్మ, మురళి ,సంతోష్ ,కృష్ణ ,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బ్రోంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు

**ఆర్మూర్ విశాల భారతి** నందిపేట్ మండలం కేంద్రంలోని నియో లిటిల్ పవర్ హైస్కూల్ విద్యార్థులు బ్రోంజ్ మెడల్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోజూరి అరుణ్ కుమార్ తెలిపారు. అండర్ 14 విభాగంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లాంగ్ జంప్ లో సిద్ధు నాయక్, జావిలిన్ త్రో విభాగంలో శ్రీనిధి రాజ్, మూడో స్థానంలో నిలిచి మెడల్ సాధించారు. మెడల్ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సిబ్బంది అభినందించారు. జాతీయస్థాయిలో ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి కిరణ్, ప్రైమరీ ఇంచార్జ్ అఖిల, వ్యాయామ ఉపాధ్యాయులు వికాస్, నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణేశుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లిలోని శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డు వేలం పోటాపోటీగా సాగింది. చివరకు రూ.1,55,116కి కొంతం సుధాకర్ రెడ్డి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ భగవంతుడి ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్

**కల్వకుర్తి, విశాల భారతి** కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పని చేసే ఖరీమ్ కుమారుడు ఉరి వేసుకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ బుధవారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కౌన్సిలర్ లు శానావాజ్ ఖాన్, ఎజాస్, నాయకులు రమాకాంత్ రెడ్డి, రేష్మ, రెహానా, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.



# వాగును తోడేస్తున్నారు

- యథేచ్ఛగా ఇసుక అక్రమ తరలింపు
- చోద్యం చూస్తున్న అధికారులు

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలం లో ఇసుక అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. అనుమతులు లేకుండానే అధికారుల అండదండల తోనే ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయ లుగా వర్ధిల్లుతోంది అని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫియా పట్టపగలే వాగును తోడేస్తుస్తోంది. ముల్కనూరు భీమదేవరపల్లి కొప్పూర్ మీదుగా వాగు ప్రవహిస్తోంది. ముఖ్యంగా ముల్కనూర్ ప్రాంతం లో ఈ వాగును ఎక్కువగా లూటీ చేస్తున్నారు. అలా చేస్తే మునుముందు బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంటుందని పలువురు ఆరోపిస్తుంద్రు. ఈ ఇసుకను ఫిల్టర్ చేసి గృహ నిర్మాణాలకు తదితర పనులకు వినియోగిస్తుంటారు. తద్వారా ఇసుక క్వాలిటీ లేక చేపట్టిన నిర్మాణాలు కూలిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ.4,500 నుం బి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.వాగు నుంచి ఇసుక అక్రమ వ్యాపారం చేయొద్దని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. అయితే, మండలం లో యధేచ్చగా ఇసుక అక్రమ దందా సాగుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



## గురుకుల పాఠశాలల

# పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి
- టిఎస్ యుటిఎఫ్, గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**పటాన్ చెరు,విశాలభారతి:** గురుకుల పాఠశాలల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్, గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దశల వారీ నిరసనలలో భాగంగా పట్టణంలోని గురుకులంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల పని వేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని, ఉపాధ్యాయులు వత్తిడి లేకుండా పనిచేసేటట్లు ఉండాలన్నారు. విద్యార్థులపై మానసిక వత్తిడి, పౌష్టికాహార లోపం, శారీరక వ్యాయామం లోపం వివిధ మానసిక రుగ్మతలకు దారితీసి ఆత్మహత్యలకు కారణమౌతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల సొసైటీల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ జిఓ నెం.16 పాఠశాల విద్య తేది. 2.07.2024 ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో ఉత్తర్వులు ఇచ్చారని, ఈ టైంటేబుల్ శాస్త్రీయంగా లేదని చెప్పారు. పాఠశాలల ప్రాంగణంలో వసతి గృహాలు లేనందున నూతన పని వేళలు సిబ్బందికి కూడా కష్టంగా మారినట్లు, ఉదయం 8 గంటల నుండి 11.15 వరకు ఏకబిగిన తరగతిలో కూర్చోవటం, కేవలం పది నిముషాల వ్యవధిలో 600 మంది విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవటం, ఉదయం స్నాన గదులకు కేవలం 15 నిమిషాలు మాత్రమే సమయం నిర్ణయించటం సమంజసం కాదన్నారు. విద్యార్థులకు ఉదయం 7 గంట లకు అల్పాహారం అందించి మధ్యాహ్నం వంటి గంట కు భోజనం పెట్టడంతో ఆకలికి ఆగలేకపోతున్నారని, సాయంత్రం 4.30 గంటలకు స్నాక్స్ ఇచ్చి, 6.30 కే భోజనం పెట్టడంతో సరిగా తినటం లేదని చెప్పారు. పనివేళలు విద్యార్థులకు అనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభ రాణి, మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య నాయుడు, కార్యదర్శి హాలీం, గురుకుల ఉపాధ్యాయులు జయ, స్వప్న, ఉమ, లక్ష్మి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రికార్డు ధర పలికిన భజరంగ్ యూత్ లడ్డు



**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ కాలనీలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు తొమ్మిది రోజులు పాటు విశేష పూజలందుకున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో పట్టణానికి చెందిన కౌకుంట్ల శరత్ రెడ్డి రూ.1.70 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. ఇది ఆమనగల్లు పట్టణంలో రికార్డు ధర ప్రజలు భావిస్తున్నారు. ధనలక్ష్మి మాలను మంచుకొండ చంద్రశేఖర్ 1,02,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఆపిల్ కలశం శాలువాను పసునూరి విష్ణుమూర్తి రూ.55,116 కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రహీతలకు శాలువాతో సన్మానించి, పుర వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.



# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** విద్యార్థులు క్రీడల్లో రాణించాలని రాయపోల్ మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదివే విద్యార్థులకు అవసరమైన స్పోర్ట్స్ దుస్తులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని క్రీడలతో మానసిక ఒత్తిడి జయించాలని గెలుపు ఓటములతో కాకుండా క్రీడ స్ఫూర్తి తో ఆడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న

# రమాదేవి రాజబాబు దంపతులు



**సైదాపూర్, విశాల భారతి** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి మండపం ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజుల పూజల అనంతరం వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని వేలం వేయగా అదే గ్రామానికి చెందిన పెరుమాండ్ల రమాదేవి రాజబాబు దంపతులు రూ.8016కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సత్కరించారు. అలాగే ఈ లడ్డూ ప్రసాదాన్ని వారి ఇంటిలోకి తీసుకెళ్లి.. బంధువులకు, చుట్టాలకు, స్థానికులకు పంచి పెట్టారు.



# పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని రైతుల ధర్నా

- రోడ్డుపై పాలు పోసి నిరసన

**ఆమనగల్లు, విశాలభారతి ::** పాల ఉత్పత్తిదారులకు విజయ డైరీ నుండి రావాల్సిన మూడు నెలల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై పాడి రైతులు ధర్నా నిర్వహించి రోడ్డుపై పాలు పోసి తమ నిరసన తెలిపారు. వారికి బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతులు, నాయకులు మాట్లాడుతూ పాడి పరిశ్రమనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమకు పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినెల పాల ఉత్పత్తిదారులకు 15 రోజులకోసారి బిల్లు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనురాధ, డిసిసిబి జిల్లా డైరెక్టర్ గంప వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కుమార్ సరిత పంతునాయక్, సర్పంచ్ సోనా శ్రీను నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు, బాలస్వామి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పరమేష్, రమేష్ నాయక్ వెంకటేష్, రమేష్ నాయక్, బద్దు, మల్లేష్, మాల్యా నాయక్, శివ కుమార్, భాస్కర్ రెడ్డి,శేఖర్,స్కైలాబ్,మహేష్, నర్య, లక్ష్మణ్,రమేష్,గణేష్, బాలస్వామి, భీమయ్య, భాస్కర్, రవీందర్, ప్రశాంత్, రైతులు నాయకులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కొరకై సంతకాల సేకరణ

- మహిళలకు రక్షణ లేకుండా పోతుంది.
- మరిపెడ మండలం సిఐటియు ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ.
- సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బేస్తా సంపూర్ణ.



**డోర్నకల్, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మహిళలకు రక్షణ కల్పించాలని సంతకాలు సేకరణ చేయడం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ ఆధ్వర్యంలో సంతకాలను సేకరిస్తూ ప్రతి మహిళకు రక్షణ కల్పించాలని మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు,మహిళలపై అన్ని రకాల వివక్ష, హింసను, ఒంటరిగా మహిళలు పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పిస్తున్నామని భావన వారికి కలగాలని, ప్రభుత్వ పాలకులు మారిన మహిళల మీద జరుగుతున్న దాడులను ఎవరు ఆపడం లేదని వారికోసం ఒక రాజ్యాంగపరమైన జీవును తీసుకొచ్చి రాజ్యాంగంలో పొందపరచాలని, మహిళలకు భద్రత కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సిఐటియు తరపున ప్రభుత్వాన్ని జిల్లా అధ్యక్షురాలు బేస్త సంపూర్ణ డిమాండ్ డిమాండ్ చేయడం జరిగింది. బుధవారం సంతకాల సేకరణలో అబ్బాయిపాలెం, నిలుకుర్తి అమృనాయక్ తండ, ధరావత్ తండాలలో సంతకాల సేకరణ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మీకాంత, గణిత, పార్వతి, పద్మ, సునీత, భద్ర, లావణ్య, సరోజన, కమలమ్మ తొట్టి అరుణ, కమల, మంగమ్మ,లక్ష్మీకాంత, సత్యవతి, పాల్గొనడం జరిగింది.



# లడ్డు వేలం పాటను దక్కించుకున్న బండి వేణు

- ఆర్ఎస్ ప్లాజా ఆధ్వర్యంలో
- గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు.

**మరిపెడ, విశాల భారతి:** మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా ఆధ్వర్యంలో నవరాత్రులు మండపంలో గణనాథుడు పూజలను అందుకున్నడు.7 వార్డు రత్న స్కూల్ బజార్ లో ప్రతి సంవత్సరం లడ్డు పాట రసవతారంగా జరుగుతుంది. అలాగే ఈ సారి కూడా లడ్డు వేలం పాటలో బండి వేణు కుమారుడు అరుణ్ కుటుంబ సభ్యులు 66116/ దక్కించుకున్నారు. విఘ్నేశ్వరుని మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు,హుండీ దక్కించుకున్న భక్తులకు విఘ్నాలు తొలగి గణనాధుని ఆశీస్సులతో చేసే ప్రతి వ్యాపారంలో లాభపెక్ష కలిగి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుంది. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్ఎస్ ప్లాజా ఆధ్వరంలోని మండపంలో గణనాథుడికి ప్రత్యేక గుర్తింపు అనేది ఉంటుంది.అలాగే అన్నదానం నిర్వహణ కూడా ఎంతో హాట్టహాసంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు.నవరాత్రులు యువకులు గణనాధుని పై భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు,మహిళలు,మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించడంతో పాటు ప్రతి పూజ కార్యక్రమంలో ప్రత్యేక భర్తీశ్రద్ధలను చూపించారు. డప్పు వాయిద్యాలతో,ఆటపాటల నవృత్యాల నడుమ గణనాధుని భక్తిశ్రద్ధలతో మళ్లీ రా గణనాథుడు అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అందరూ, మహిళలు, చిన్నపిల్లలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# పోచారం గణేష్ లడ్డూను దక్కించుకున్న తలారి నగేష్

- వేలం పాటలో రూ.4.20 లక్షలు పలికిన లడ్డూ
- ఘనంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు మండలం పోచారం గ్రామంలో శ్రీ రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 25వ వార్షికోత్సవ గణనాథుని నవరాత్రోత్సవాలు ఘనంగా ముగిశాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, సంబరంగా నిర్వహించారు. వినాయకుని లడ్డు కోసం నిర్వహించిన వేలం పాటలో రూ. 4.20 లక్షలకు లడ్డూ ధర పలికింది. తలారి నగేష్ వేలం పాటలో లంబోదరుడి లడ్డును దక్కించుకున్నారు. వినాయకుని లడ్డూను సొంతం చేసుకున్న తలారి నగేష్ కు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గణనాథుడి లడ్డూ ప్రసాదం తనకు దక్కడం తన అదృష్టం అని తలారి నగేష్ సంతోషం వ్యక్తం చేశారు.

# దుర్గా మాత కమిటీ అధ్యక్షునిగా శ్రీనివాస్



**చిగురుమామిడి, విశాల భారతి** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శ్రీ దుర్గ మాత ఉత్సవ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుధగోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నడిగోట్టు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల మొగిలి, కార్యవర్గ సభ్యులుగా చెలిమేల ధర్మయ్య, చింతపూల ఈశ్వరయ్య, నిలుగొండ రమేష్, సుధాగోని సంపత్, కుట్ల శ్రీనివాస్, పుల్లూరి శ్రీనివాస్, సొన్నాయిల భరత్, భీమర లక్ష్మణ్, తోట సతీష్, పేందోట రఘునాధ చారి, వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరి ఎన్నిక పట్ల లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు గాదే రఘునాథ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కంది రాజశేఖర్ రెడ్డి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధికి చెక్కు అందజేత



**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి డివిజన్ దయార్ గూడ కూడా కు చెందిన బి.ప్రమీల గత పొన్నేరుగా అనారోగ్యంతో పడుతుండడంతో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ చొరవతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో ఆమెకు సీఎం సహాయనిధి నుంచి లక్ష పదివేల రూపాయల ఎల్ఓసి చెక్కు మంజూరు అవడంతో కూకట్పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాధవరం కృష్ణారావు బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆధారాలు ఉంటే చూపండి చర్చకు మేము సిద్ధం

- నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,నల్ల శ్రీరాములు,ఝూన్సిరెడ్డి వ్యక్తిగత సలహాదారుడు విజయెందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కిడ్నాప్లకు, వసూళ్లకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా తమ నాయకురాలు పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝూన్సీరెడ్డిలపై ఆరోపణలు చేస్తున్నారని, అసలు ఆధారాలతో ఏ ఒక్కటీ చూపెట్టిన దాఖలాలు ఇప్పటివరకు లేవని అన్నారు. ఇసుక దందా, భూకబ్జాలు చేసింది మీరని, మేము ఆధారాలతో నిరూపిస్తామని,గత ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణ,అక్రమ మైనింగ్ పాల్పడితే ఇప్పుడు తమ నాయకురాలు ప్రజలపక్షాన నిలబడి వారి ఆదేశాల మేరకు అక్రమ ఇసుకకు,మైనింగ్ కు బ్రేకులు వేశామని అన్నారు. ఇప్పటికైనా తమ మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తుందని,ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుచేస్తే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానికి కూడా తమ నాయకురాలు వెనుకాడదని,ఓటమిని జీర్ణించుకోకుండా ఇలాంటి తప్పుడు ఆరోపణలు తమపై చేస్తున్నారని అన్నారు. సొంత డబ్బులతో కాలువలను తీయించి రైతులకు నీళ్ళందిస్తున్న ఘనత మా నాయకురాలిదని అని అన్నారు. పాలకుర్తి నియోజక వర్గంలో అభివృద్ధి చేయడంలో తమ నాయకురాలు ముందుంటారని, అసెంబ్లీలో పాలకుర్తి నియోజక వర్గం గురించి అసెంబ్లీలో మాట్లాడింది తమ నాయకురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి,తోటకూరి పాండు కృష్ణ, ఉప్పుల సురేష్ బాబు, ఎస్సీ,ఎస్టీ,బిసి మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,నాయకులు ఓడపెల్లి రవీందర్, మహ్మద్ రసూల్,బోనగిరి యకశ్వామి,దౌపాటి రవి, రాజేందర్,దేవా నాయక్,తదితర మండల నాయకులు పాల్గొన్నారు.



# అనుమతిలేని వెంచర్ కూల్చివేత

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం చిన్నమ్మడూర్ గ్రామంలో అనుమతులేని వెంచర్ పై బుధవారం తహసిల్దార్ కు దేవరుప్పులో గ్రామస్థులు ఫిర్యాదు చేయగా తహసిల్దార్ స్పందించారు. దేవరుప్పుల మండలం, చిన్నమడు గ్రామంలోని గత రెండు సంవత్సరాల క్రితం అనుమతులేని వెంచర్ ఇష్టారాజ్యంగా కొనసాగుతుందని, సర్వే నెం 15, 18, 26, లలో సుమారు 35 ఎకరాల భూమినిగుంటల వారీగా చేయడంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయం గండి కొట్టిన ఎకరానికి నాలుగు గుంటలు గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన భూమిని ఇవ్వకుండా అక్రమంగా ప్లాట్లు అమ్ముకుంటున్నారని, గ్రామ పంచాయతీకి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారని, గ్రామ పంచాయతీకి రావలసిన భూమి రిజిస్ట్రేషన్ చేసి అనుమతులు తీసుకోవలసింది ఉండగా అధికారులను పక్కదారి పట్టించి ఇష్టారాజ్యంగా వ్యాపారం నడుపుకుంటున్నారని చిన్న మదూర్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగానే అక్రమంగా నిర్మించిన గోడలను, షెడ్డును,సైడ్ వాల్ ను డోజర్ సహాయంతో దగ్గరుండి కూల్చివేయించారు. ఇందులో తహశీల్దార్ హుస్సేన్,ఎంపిఓ సురేష్,ఆర్ఐ లు రాజు, మండల దీర్ఘవర్లు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



**కోదాడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పీజు బకాయిలను విడుదల చేయాలని, గురుకులాలు పెంచాలని, హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని తదితర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడి చేయనున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఫీజు రియంబర్స్మెంట్ పథకం పెట్టినందున పెండింగ్లో ఉన్న 4400 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్ విడుదల కాక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం వెళితే కాలేజ్ యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని, హాస్టల్ కు పక్కా భవనాలు నిర్మించాలని తెలిపారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఘనంగా ఎర్ర సుధాకర్ జన్మదిన వేడుకలు

**శాలిగౌరారం, విశాలభారతి:** గురజాల గ్రామానికి చెందిన తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర సుధాకర్ జన్మదిన వేడుకలు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో బుధవారం గురజాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మందుల సామేలు సమక్షంలో కేక్ కట్ చేసి ,ఎర్ర సుధాకర్ కు ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఆయురారోగ్యాలతో ఎర్ర సుధాకర్ ఉండాలని ఆ భగవంతుడు ఎప్పుడూ చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గూని వెంకటయ్య, ననుబోతు అంజయ్య ,కోక సాయి, ముత్యాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు హైస్కూల్ విద్యార్థిని ఎంపిక



**పాలకుర్తి, విశాలభారతి:** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ 9వ తరగతికి చెందిన ధరావత్ గాయత్రి అనే విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పాయం శోభారాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈనెల 11న జనగామలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో 60 మీటర్ల విభాగంలో గాయత్రి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఈనెల 19వ తేదీన హైదరాబాద్ లో జరుగుతాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మామిండ్ల సోంమల్లు తెలిపారు. కాగా విద్యార్థి ఎంపిక పట్ల టీచర్లు ఓరుగంటి రమేష్, బలరాం, వెంకటయ్య, మాలతి, అశోక్, నరసింహమూర్తి, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.




# సచివాలయంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

- ఐలమ్మ వారసులను ప్రభుత్వం ఆదుకోవాలి
- ఐలమ్మ పౌండేషన్ ఆవిర్భావ సభలో వక్తలు

**పాలకుర్తి, విశాలభారతి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరల అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ఆవిర్భావ సభలో వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ఆవిర్భావ సభను బుధవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పౌండేషన్ అధ్యక్షుడు చిట్యాల యాకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నూతన కమిటీని ప్రకటించడంతోపాటు లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు, సీపీఐ రాష్ట్ర నాయకులు పశ్య పద్మ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాన్ని ముందుండి నడిపి ఐలమ్మ అట్టడుగు వర్గాలకు బాసరగా నిలిచిందని కొనియాడారు. ఐలమ్మ పోరాట పటిమ తెలంగాణ రాష్ట్ర సాధనకు స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అనేక త్యాగాలతో జరిగిన రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పలు పార్టీలు ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రజాకార్లు, దేశ్ముఖ్ లకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టులు ఈ పోరాటం సాగించారని వివరించారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి సైదయ్య, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్, సాహితీవేత్త శంకరమంచి శ్యాం ప్రసాద్, ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్, సట్ల అంజలి ఐలమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సింగరాజుపల్లి గ్రామపంచాయతీలో అన్నప్రసన

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి,నీర్మాల, చిన్న మదూరు, ధరావత్ తండా గ్రామపంచాయతీలలో పోషణ మాసం సందర్భంగా అన్నప్రసన కార్యక్రమం ఐసిడిసి సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్న ప్రసన తదనంతరం వారు మాట్లాడుతూ, చిన్నపిల్లల నుండే అన్ని పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. గర్భిణీలు ప్రతిరోజూ మంచి విటమిన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి. బిడ్డ పుట్టగానే తల్లిపాలు పట్టాలి. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇచ్చి ఏడవ నెల నుండి అదనపు ఆహారం ఇవ్వాలి. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం రోజుకు 100 గ్రాముల చొప్పున ఇవ్వాలి. గర్భిణీ స్త్రీలు రోజువారి ఆహారంలో తప్పనిసరిగా పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, తీసుకోవాలి. బరువు తక్కువ పిల్లలకు ప్రత్యేక శ్రద్ధతో కూడిన ఆహారం ఇవ్వాలి. చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఎదగాలి అంటే అందుబాటులో ఉండే ఆహార పదార్థాలలో 24 రకాల ఆహార పదార్థాలు చేసి పెట్టాలని బాలింతలకు, తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మధూకర్, ఏఎన్ఎం సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయులు మేకపోతుల రేణుక, కొమ్ము మంగ, సిఎ మహేశ్వరి,ఆశా వర్కర్ శారద, ఆయాలు లక్ష్మీ, శంకరమ్మ, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ జోలికొస్తే బిజెపి ఉనికి లేకుండా చేస్తాం

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి నేతల దిష్టిబొమ్మ దగ్ధం

**తొర్రూరు, విశాలభారతి:** జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జోలికి వస్తే బిజెపి నాయకుల ఉనికి లేకుండా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ఏఐసీసీ అగ్రనేత,పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు,మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో ధర్నా చేసి ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి మాజీ ఎమ్మెల్యే తన్విదర్ సింగ్ ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గాడ్స్ వారసుల్లారా ఖబర్దార్ దేశం కోసం ప్రాణాలర్పించి తునకలుగా రక్తం చిందించిన వారసుడు రాహుల్ గాంధీ జోలికొస్తే డీజే నాయకుల ఉనికి లేకుండా చేస్తామని బయట తిరగాలంటే గుండెలో ఉనుకు పుట్టేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మత రాజకీయాల పార్టీ కాదని అన్ని మతాలను అన్ని కులాలను గౌరవించి కలుపుకుపోయే పార్టీ అని అన్నారు.ఆర్ఎస్ఎస్ ముసుగులో కుల మతాలకు చిచ్చు పెట్టే పార్టీ బిజెపి అని విమర్శించారు. జాతీయ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బిజెపి నాయకుడు ఢిల్లీ రాజధాని నడిబొడ్డున అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరించిన ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షా ఏమాత్రం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బిజెపి నేతల అహంకారపూరితమైన మాటలను మానుకోవాలని తక్షణమే నరేంద్ర మోడీ దీనికి బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, వెంకటాచారి,దొంగరి శంకర్, వెన్నం సోమిరెడ్డి,పాడ్యా రమేష్ నాయక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్దతిలోనే ఎన్నికల ప్రచారం నిర్వహించాలి



**భీమదేవరపల్లి, విశాల భారతి** మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ సొసైటీలో పాత పద్ధతిలోని ఎన్నికల ప్రచారం నిర్వహించాలని ఆ సంఘ సొసైటీ సభ్యుడు మీసా మహేష్ పేర్కొన్నారు. మండలంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 14 రోజులు 14 గ్రామాల్లో సొసైటీ ఎన్నికల ప్రచారం నిర్వహించాల్సి ఉండగా, ప్రచార రోజులు తొమ్మిది రోజులకు కుదించగా 14 గ్రామాల్లో ఉన్న సొసైటీ సభ్యుల పేర్లు తెలుసుకోవడానికి, సమయం సరిపోవడం లేదని ఆరోపించారు. తద్వారా ఒకే పాలకవర్గం పలుమార్లు పోటీలో గెలుపు సాధించడానికి కారణం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పద్ధతిలోనే 14 రోజులు ఎన్నికల ప్రచారం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఏ గ్రామాన్నికి సంబంధించిన డైరెక్టర్ ఆ గ్రామ సభ్యులచే ఎన్నుకునే పద్ధతిని ఈనెల జరిగే 68 వార్షిక మహాసభలో ప్రవేశపెట్టాలన్నారు. తద్వారా సంఘం గురించి ఎప్పటికప్పుడు సమాచారం గ్రామ సభ్యులకు అందుతుందని పేర్కొన్నారు .

# 21వరకు అభ్యంతరాల స్వీకరణ

**సూర్యాపేట, విశాల భారతి** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై ఈనెల 21 వరకు అభ్యంతరాలు ఆక్షేపణం ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని జిల్లా ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానిక గ్రామపంచాయతీ మండల అభివృద్ధి కార్యాలయంలో జాబితా ప్రదర్శించడం జరిగిందని,అట్టి జాబితా పై అభ్యంతరాలు ఆక్షేపణలు ఉంటే ఈనెల 21లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. పార్టీ అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 26 లోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. తుది ఫోటో ఎలక్ట్రాన్ జాబితాను ఈనెల 28న ఆయా గ్రామపంచాయతీ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత జాబితా సాఫ్ట్ గా పైన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని వెల్లడించారు. 18న జిల్లాస్థాయి 19న మండల స్థాయిలో జరిగే సమావేశాలకు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను తప్పక పిలవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితా సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగింపు, అడ్రస్ చెంజ్ ఆన్లైన్లో వచ్చిన ఫామ్స్ ని విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరిచేయాలని అన్నారు. బుధవారం వరకు 10,02,282 ఓటర్లకు గాను, 9 ,14, 259 ఓటులను పరిశీలించడం జరిగిందని.. 91.2% ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగిందని, దీనిలో 2 0 0 1 వివిధ ప్రాంతాలకు మార్పులకు, 46 0 8 మంది ఓటర్లు చనిపోయినట్లుగా గుర్తించడం జరిగిందని, 15 39 జాబితాలో ఫోటోలు సరిగా లేకుండా(బ్లర్)ఉన్నవి, 827 ఓట్లు డబల్ ఓట్స్ గా గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జాబితాలో ఫోటో అడ్రస్ వివరాలు క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వీటిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి ,ఎలక్షన్ సూపరెండెంట్ శ్రీనివాసరాజు, సెక్షన్ సూపర్డెంట్ పద్మారావు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు ,బిజెపి పార్టీ నుండిఆబీద్, సిపిఎం పార్టీ నుండి కోట గోపి, బిఆర్ఎస్ పార్టీ నుండి సత్యానారాయణ , బీఎస్పీ పార్టీ నుండి స్టాలిన్ ,న్యుడెమోక్రసీ డేవిడ్ కుమార్, ప్రజావాణి పార్టీ నుండి లింగిరి వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు , అధికారులు సిబ్బంది పాల్గొన్నారు






# బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన కొడకండ్ల మార్కెట్ మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకులు కుతాటి నర్సింహులు అనారోగ్యంతో ఇటీవల శస్త్ర చికిత్స అనంతరం ఇంటివద్ద చికిత్స పొందుతుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం ఆయన ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకుడు బస్వ మల్లేశం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, PACS డైరెక్టర్ కొత్త జెలెందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోతి ప్రవీణ్, వంగ అర్జున్, ఉసిరిపెల్లి కొండజీ, కాడబోయిన యాదగిరి,గ్రామ పార్టీ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్, దరావత్ నరేష్, తదితరులున్నారు.

# మహిళా భద్రతలో షీ టీమ్స్ పని చేస్తున్నాయి

- వేధింపులపై పిర్యాదు చేయాలి
- జిల్లా షీ టీమ్స్ హెల్ప్ లైన్ నంబర్ 8712686056




**సూర్యాపేట, విశాల భారతి** మహిళా, విద్యార్థినుల రక్షణలో బాగంగా సూర్యాపేట జిల్లాలో షీ టీమ్స్ పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారని, వేదింపులకు గురవుతున్న మహిళలు, విద్యార్థి నిలు నిర్భయంగా పిర్యాదు చేయాలని, అవసరాన్ని బట్టి పిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపినారు. రద్దీ ప్రాంతాలు, కళాశాలలు, బస్టాండ్ ప్రాంతాల్లో షీ టీమ్స్ సంచరిస్తూ వేదింపులకు పాల్పడుతున్న ఆకతాయిలను గుర్తించి స్పాట్ లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, కేసు నమోదు చేయడం జరుగుతున్నదని, వేదింపులకు పాల్పడుతున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారని తెలిపారు. కుటుంబ తగదాల్లో బార్య, భర్తలకు కౌన్సిలింగ్ ఇస్తున్నారని, మహిళల, విద్యార్థినుల పట్ల ఆకతాయి పనులకు పాల్పడుతున్న యువతను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని చెప్పారు. కోదాడ సబ్ డివిజన్ పరిధిలో గత నెలలో షీ టీమ్స్ కార్యాలయం ప్రారంభించి మహిళ, విద్యార్థినుల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నారని, కోదాడ డివిజన్ పరిధిలో హాట్ స్పాట్ ప్రదేశాలు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టారని తెలిపారు. డివిజన్ పరిధిలో గత 15 రోజులుగా 23 కౌన్సిలింగ్ లు, 15 అవగాహన కార్యక్రమాలు, 25 కేసులు నమోదు చేయడం జరిగినదన్నారు. జిల్లా వ్యాప్తంగా గత నెల రోజులుగా జిల్లాలో షీ టీమ్స్ అధ్వర్యంలో 42 మందికి కౌన్సిలింగ్ లు, 28 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, 13 పిర్యాదులు స్వికరించారని, ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునీ 45 కేసులు నమోదు చేయడం జరిగినదన్నారు. వేధింపులపై హెల్ప్ లైన్ నంబర్ 8712686056 ద్వారా పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఎవరైనా మహిళలను, విద్యార్థి నిలను వేదిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. యువత క్రమశిక్షణతో ఉండాలని , ఎదుటి వారిని గౌరవించాలని , విద్యార్థులను ఇబ్బందులు పెట్టవద్దు అన్నారు. కష్టపడి చదువుకునీ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.

# అంబేద్కర్ అభయస్తం అమలు చేయాలి

- బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్



**కొత్తగూడెం, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం సాంఘిక సంక్షేమ మంత్రిని వెంటనే నియమించి సంక్షేమ బడ్జెట్ విడుదల చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుదవారం నాడు కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 9 నెలలు గడిచిన సాంఘిక సంక్షేమ మంత్రిని నియమించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు దృష్టిసారించి మంత్రివర్గ విస్తరణలో సాంఘిక సంక్షేమ మంత్రిని వెంటనే నియమించి ఎస్సీ కార్పొరేషనుకు నిధులు విడుదల చేయాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో దళిత బంధు పేరుతో దళితులను నిరాశకు గురి చేసిందని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించక పోవడం వల్ల గ్రామీణ ప్రాంతంలో ఏ ఒక్క నిరుద్యోగి,నిరుపేదలకు లబ్ధి చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఎన్నో ఆశలు పెట్టుకొని గెలిపించిన అనగారిన వర్గాల ప్రజలకు ప్రజా పాలన ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఎస్సీ కులాలకు అంబేద్కర్ అభయస్తం రూ.12 లక్షలు చెప్పిన ప్రకారంగా వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చిన్న తరహా పాడి పరిశ్రమలు, గేదెలు,గొర్రెలు,మేకలు,ఎస్సీ రైతులకు వ్యవసాయ బోరు బావులు పని ముట్లు,చర్మకారుల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించి నిరుద్యోగులను, నిరుపేదలను ఆదుకోవాలని ఆయన కోరారు.



# సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలి

- సమీక్ష సమావేశంలో పాయం

మణుగూరు, విశాలభారతి: ఇది ప్రజా ప్రభుత్వం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో బుదవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగిడేరు పంచాయతీ పరిధిలో గల గ్రామలలో నీటి సరఫరా, కరెంటు సమస్యల గురుంచి, ఇరిగేషన్ ఇలా అన్ని సమస్యలను అధికారుల దృష్టి లోకి తెచ్చి వారం లోగ అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనీ అదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రెండు రోజుల్లో నీటి విడుదలకు ఏర్పాట్లు

- రైతులకు కాంగ్రెస్ నాయకులు భరోసా

**నడిగూడెం, విశాలభారతి:** రామచంద్రపురం గ్రామంలో గత పద్దెనిమిది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద కారణంగా కాగిత రామచంద్రపురంలో ఎన్ఎస్పి కాల్వకుపడినగండి మరమ్మత్తుల పనులను పరిశీలించేందుకు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు,కోదాడ మాజీ ఎంపీపీ వంగవీటి రామారావు ,కోదాడ నియోజక వర్గ, నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి పడిన ప్రాంతాన్ని జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడాతు ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ప్రజలు,రైతులు వారి మాటలు నమ్మొద్దని తెలిపారు. గండి పడిన ప్రాంతంలో ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మత్తులను పటిష్టంగా దృఢంగా ఉండే విధంగా భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఇ ఇ,ఏఈ, జేఈ లు పనిని దగ్గరుండి చేపడుతున్నారని, అన్నారు. మరో రెండు మూడ్రోజుల్లో నీళ్ళు వదిలే విధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ రైతులకు గెటప్ లు వేసి తానే సొంతంగా ట్రైనింగ్ లు ఇచ్చి ధర్నాలు చేయించటం అనేది అందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఇంకోసారి ఉత్తమ్ దంపతులపై అసత్య ప్రచారం మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత్కూరి వెంకట్ రెడ్డి, పార్టీ మహిళా అధ్యక్షురాలు నలినిరెడ్డి,మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి,మాజీ జెడ్పిటిసి బాణాల కవితనాగరాజు,మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, నాయకులు రావెల్ల కృష్ణ,ఆవుదొడ్డి ధనమూర్తి, నాగిరెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత కార్యక్రమం గురించి అవగాహన

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రం లోని గవర్నమెంట్ హై స్కూల్ లో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా పాలకీడు గ్రామపంచాయతీలోని పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛత కార్యక్రమం గురించి అవగాహన కల్పించి అనంతరం మానవహారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో జి.లక్ష్మీ , పంచాయతీ కార్యదర్శి పి.రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు, ఏయన్ యం , ఆశ వర్కర్ ,గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

- అన్నదాన కార్యక్రమం

**షాబాద్, విశాల భారతి :** షాబాద్ మండల పరిధి లోని చెర్లగూడ గ్రామములో బుధవారం ఉదయం 7 గంటలకు గణపతి పూజ చేసి అనంతరం హనుమాన్ నామస్మరణ, నలుగురు దంపతులతో యజ్ఞం, అన్నదాన కార్యక్రమం, షాబాద్ శిశుమందిర్ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమం అనగా కోలాటం, చెక్క భజన, చెర్లగూడ గ్రామానికి చెందిన బెన్నురి ప్రవస్వి భరత నాట్యం, భజన కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి వినాయక సేవ సమితి ఆహ్వానం మేరకు షాబాద్ సిఐ కాంత రెడ్డి హాజరైనారు. మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దామని వినాయక సేవ సమితి సభ్యులు పేర్కొన్నారు. వినాయక నిమర్జనం సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం భజన పాటలతో ఆట పాటలతో గణపయ్యను గ్రామములో శోభ యాత్ర తీసి తీర్థ ప్రసాదం వితరణ చేసి అనంతరం చిన్నారులతో ఉట్టి కార్యక్రమం నిర్వహించి, షాబాద్ చెరువుకు తీసుకెళ్లి వినాయక నామాలు పలుకుతూ వినాయకుని నిమర్జనం చేసారు. ఈ కార్యక్రమంలో వినాయక సేవ సమితి సభ్యులు, చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.




# ప్రభుత్వ ఆసుపత్రుల తనిఖీ చేసిన ప్రోగ్రాం ఆఫీసర్

**మరిపెడ, విశాలభారతి:** మండలంలో పిహెచ్ సిలను నాగేశ్వరావు పోగ్రాం ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నా పురుషోత్తమాయ గూడెం, ఎల్లంపేట, చిల్లంచర్ల ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అసంక్రామిక వ్యాధులైన బిపి, షుగర్ పేషెంట్స్ రిజిస్టర్లు వెరిఫికేషన్ చేయడం జరిగింది. అదేవిదంగా ప్రతి నెల ఫాలోప్ చేసి తప్పని సరిగా ఆన్లైన్ చేయలని తెలిపారు. ప్రతి ఒక్కరికి నెలకు సరిపడా మందులు పంపిణి చేయలని తెలిపారు. బిపి, షుగర్ అదుపులో ఉన్నపుడే గుండె జబ్బులు, పక్షం వాతం, కిడ్నీ, సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని డాక్టర్ నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపెర్వైసోర్స్ కృష్ణ, ఆచార్యులు, పల్లె దవాఖాన సిబ్బంది సతీష్, ఉపేంద్ర, ఎ యన్ యం యస్ లు పద్మ, హుస్సేన్ బీ, మహిబూబ, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు




# ఎన్ హెచ్ఆర్ సి జిల్లా అధ్యక్షులుగా మారెళ్ళ విజయకుమార్

- నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భద్రయ్య

**కొత్తగూడెం, విశాలభారతి :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ చైర్మన్ స్వప్న ఎం ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన మారెళ్ళ విజయకుమార్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు జారీ చేసి నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. గతంలో జిల్లా ఇన్చార్జిగా పనిచేసిన విజయ్ కుమార్ సేవలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధ్యక్షులుగా, సామాజిక ఉద్యమకారుడు విద్యావంతుడైన భానుప్రకాష్ ను ప్రధాన కార్యదర్శిగా నియమించామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు మారెల్లి విజయకుమార్ మాట్లాడుతూ తనపై వచ్చిన నమ్మకంతో తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం నిజాయితీగా నిస్వార్ధంగా చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గూడూరు మాంచాలక్కా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోరపూడి భాస్కరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది మాదాసు మొగిలయ్య, పాక శ్రీనివాస్ యాదవ్, ఎండి సర్వర్ అహ్మద్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉచత శ్రీకాంత్ పాల్గొన్నారు.



# నీళ్లు రాక రైతుల కళ్లల్లో కన్నీళ్లు వస్తున్నాయి

- మాజీ ఎమ్మెల్యే బొల్లం

**నడిగూడెం, విశాలభారతి:** సాగర్ ఎడమ కాలువకు నీళ్లు రాక రైతుల కళ్ళల్లో నీళ్లు వస్తున్నాయని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కాగిత రామచంద్రపురం వద్ద సాగరకు కాల్వకు పడిన గండి మరమ్మత్తు పనులను, నీరులేక ఎండిన పొలాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఉసురు పోసుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కమిషన్ల కోసం టెండర్ల పేరుతో కాలయాకున చేస్తూ రైతుల పొలాలు ఎండబెడుతున్నారన్నారు.ఎండిన పొలాలకు ఎకరాకు 20,000 నష్టపరిహారం చెల్లించాలని తక్షణమే ఎడమ కాల్వకు సాగర్ నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. గండి మర్మత్తుల పనుల నిర్లక్ష్యంలో మంత్రి ఉత్తమ్ బాధ్యత వహించాలన్నారు.గండి పడి 18 రోజులైనా పనులు పూర్తి చేయటం చూసినామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, వీరాస్వామి, లంజపల్లి నాగేశ్వరరావు, నలమాద నారాయణరావు, బొల్లం శ్రీనివాస్ దున్నా సుధాకర్, దాసరి శ్రీను, బోనగిరి ఉపేందర్ పాల్గొన్నారు.

# రూ.36,016లకు లడ్డును దక్కించుకున్న ముత్యాలు



**మునుగోడు, విశాల భారతి** చోల్లేడు గ్రామంలో బుధవారం 1వ వార్డ్ లో ఏర్పాటుచేసిన శ్రీ విఘ్నేశ్వరుని లడ్డును కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జనిగల ముత్యాలు 36,016 రూపాయలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గాదగోని ప్రసాద్, బైరుగొండ సైదులు, బైరుగొండ వెంకన్న, మదాసు సత్యనారాయణ, అనిల్, గొడ్డటి స్వామి, బొడ్డు శ్రవణ్ , హరి కృష్ణ, బైరుగొండ నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
గురువారం,
19.09.2024
హైదరాబాద్


# 'జీబ్రా' మోషన్‌పోస్టర్ విడుదల



ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై SN రెడ్డి, S పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఈ రోజు, మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తూ మోషన్ పోస్టర్‌తో రిలీజ్ చేశారు, మూవీ రిలీజ్ డేట్ ని కూడా అనౌన్స్ చేశారు. మోషన్ పోస్టర్ సత్యరాజ్, సత్య అక్కల, జెన్నిఫర్ పిసినాటో, సునీల్, ప్రియా భవానీ శంకర్, డాలీ ధనంజయ, సత్య దేవ్‌లని పరిచయం చేసింది. ప్రతి పాత్రను ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ తో ప్రజెంట్ చేశారు. మోషన్ పోస్టర్ చాలా క్యురియాసిటీని పెంచింది. చివరి ఫ్రేమ్‌లలో మొత్తం నటీనటులు కనిపిస్తున్నారు. మోషన్ పోస్టర్‌లో కాయిన్ తిప్పడం, కరెన్సీ నోట్లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుండి కారు దూకడం వంటి ఎక్సయిటింగ్ డైనమిక్ ఎలిమెంట్స్ క్రియేటివ్ గా ప్రజెంట్ చేశారు. రవి బస్రూర్ అందించిన ఇంటెన్స్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ థ్రిల్ ని మరింత పెంచింది. ఈ మైండ్ బ్లోయింగ్ మోషన్ పోస్టర్ ద్వారా జీబ్రా అక్టోబర్ 31న అన్ని దక్షిణ భారత భాషల్లో,హిందీలో థియేటర్లలోకి రానుందని అనౌన్స్ చేశారు. ఈ రిలీజ్ డేట్ ఈ దీపావళి మరింత స్పెషల్ వుండబోతోందని ప్రామిస్ చేస్తోంది.

# 'మెకానిక్ రాకీ' నుంచి సాంగ్ రిలీజ్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హైలీ యాంటిసిపేటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో రాబోతున్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి SRT ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్, ఫస్ట్ గేర్, ఫస్ట్ సింగిల్ ఇలా ప్రతి ప్రమోషనల్ మెటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ సెకండ్ సింగిల్ ఓ పిల్ల సాంగ్ ని రిలీజ్ చేశారు. ఓ పిల్లా పెప్పీ బీట్స్ తో ఇన్స్టంట్ గా లవ్ లో పడే బ్యూటిఫుల్ నంబర్. ఇటీవలే సరిపోదా శనివారం కోసం బ్లాక్‌బస్టర్ ఆల్బమ్‌ని అందించిన జేక్స్ బెజోయ్ మెకానిక్ రాకీలోని సాంగ్ సిట్యువేషన్ కి పర్ఫెక్ట్ నెంబర్ అందించారు. ఈ పాట రాకీ, ప్రియగా కనిపించిన లీడ్ యాక్టర్స్ లవ్ స్టోరీని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. బిటెక్ సమయంలో తన ప్రేమను తన అమ్మాయికి ప్రపోజ్ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్న హీరో మళ్లీ ఆమెతో కలిసే అవకాశం రావడంతో ఆనందపడతాడు. కృష్ణ చైతన్య రాసిన లిరిక్స్ హీరో లవ్ పై వున్న ఫీలింగ్స్ ని ప్రజెంట్స్ చేస్తోంది. నకాష్ అజీజ్ ఈ పాటను అద్భుతంగా పాడారు. ఈ పాటలో విశ్వక్ సేన్, మీనాక్షి బ్యూటీఫుల్ గా కనిపించారు. విజువల్స్ ప్లజెంట్ గా వున్నాయి.

# #యూఐ ది మూవీ నుంచి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్



కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న మూవీ #యూఐ ది మూవీ. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ & వీనస్ ఎంటర్టైనర్స్, కెపీ శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ టీజర్ తో వీక్షకులను ఫాంటసీ వరల్డ్ లోకి తీసుకెళ్ళారు ఉపేంద్ర. సూపర్ స్టార్ ఉపేంద్ర కు బర్త్ డే విషెస్ అందిస్తూ పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. హార్స్ రైడ్ చేస్తూ కనిపించిన ఉపేంద్ర ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ స్పెషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ అక్టోబర్ లో గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటివరకూ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది., యూట్యూబ్ మరియు సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచాయి. ఉపేంద్ర కెరీర్ లోనే హై బడ్జెట్ అండ్ క్రేజీ ప్రాజెక్ట్ గా #యూఐ ది మూవీ గ్రాండ్ గా తెరకెక్కించారు.

# 'మ్యాడ్ స్క్వేర్' నుంచి ఫస్ట్ లుక్ విడుదల



యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎప్పుడూ ముందుంటుంది. యువ నటీనటులు, సాంకేతిక నిపుణులతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రూపొందించిన 'మ్యాడ్' చిత్రం గతేడాది విడుదలై ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ వినోదాత్మక చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, భారీ బ్లాక్ బస్టర్ ను సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. కొన్ని నెలల క్రితం బ్లాక్‌బస్టర్ సినిమా 'మ్యాడ్'కి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ని రూపొందిస్తున్నట్లు ప్రకటించిన చిత్ర బృందం, వైభవంగా ప్రారంభ వేడుకను నిర్వహించింది. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా యువత ఈ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైనర్ కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో నిర్మాతలు ఒక తీపికబురు చెప్పారు. ఈ చిత్రం నుంచి మొదటి గీతాన్ని సెప్టెంబర్ 20వ తేదీన విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ తీపి కబురుని తెలపడమే కాకుండా, సాంప్రదాయ దుస్తులలో ఉన్న మ్యాడ్ గ్యాంగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది చిత్రం బృందం. ఈ పోస్టర్ లో వారి వేషధారణ, శైలి మొదటి భాగానికి భిన్నంగా ఉంది. మ్యాడ్ గ్యాంగ్ ను సరికొత్తగా పరిచయం చేస్తున్న ఈ పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. 'మ్యాడ్ స్క్వేర్' పోస్టర్ ను చూడగానే 'మ్యాడ్' అభిమానులు ప్రేమలో పడిపోతారు అనడంలో సందేహం లేదు. మొదటి భాగానికి భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన పాటలన్నీ చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ఇప్పుడు రెండో భాగంలో అంతకుమించిన చార్ట్‌బస్టర్ పాటలు ఉంటాయని నిర్మాతలు వాగ్దానం చేశారు.

# మత్తువదలరా2' కు మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది: డైరెక్టర్ రితేష్ రానా



శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్ లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియర్స్ థ్రిల్లర్ 'మత్తువదలరా 2'. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటించారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. సెప్టెంబర్ 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన హిలేరియస్ బ్లాక్ బస్టర్ ని అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రితేష్ రానా విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. చిరంజీవి గారు, మహేష్ బాబు గారు అప్రిషియేట్ చేయడం టీం అంతా హ్యాపీ గా వుంది. అది చాలా సంతోషాన్ని ఇచ్చింది. నెక్స్ట చిరంజీవి గారు ట్వీట్ చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. సీక్వెల్ చేయాలని చెర్రీగా ఎప్పటినుంచో అన్నారు. అయితే ఆర్గానిక్ గా ఓ మంచి ఐడియా వస్తేనే చేయాలి. అలాంటి ఐడియా క్రాక్ చేసి చెర్రీగారికి, టీంకి చెప్పాను. అది అందరికీ నచ్చింది. మేము అనుకున్నట్లే వర్క్ పుట్ అయ్యింది. ఆడియన్స్ సినిమాని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మేము ఊహించిన దానికంటే ఎక్కువ రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఖుషి రిఫరెన్స్ తీసుకొని అజయ్ క్యారెక్టర్ చేయాలనే ఐడియా నాదే. ఆ క్యారెక్టర్ గ్రో చూపించాలనేది ఐడియా. వున్న మూడు నిమిషాల్లో ఆయన క్యారెక్టర్ ఎస్టాబ్లెస్ చేయాలనుకున్నపుడు ఆయన చేసిన పాత సినిమాని వాడాలకున్నాను. అలా చూసిన వెంటనే ఆడియన్స్ కనెక్ట్ అవుతారనేది ఆలోచన. స్లేవ్ డ్రగ్ ని ఒక మెటాఫర్ లా వాడం. మత్తు అనేది కేవలం నార్కోటిక్స్ నే కాదు. మత్తు చాలా రకాలుగా వుంది. ముత్తు నుంచి బయటపడటం మంచిదని చెప్పడం దాని ఉద్దేశం. ఫారియా కూడా అద్భుతంగా చేశారు. ఆమెని ద్రుష్టిలో పెట్టుకునే ఆ క్యారెక్టర్ రాశాను. తను ఈ సినిమాకి ఒక ర్యాప్ సాంగ్ చేశారు. అది మూవీ ప్రమోషన్స్ కి యూజ్ అయ్యింది. హీ టీం డ్రెస్ కోడ్ లో బ్యాడ్ బాయ్స్, Brooklyn NineNine రిఫరెన్స్ తీసుకున్నాం. బడ్డీ కాప్ జోనర్ తెలుగులో లేదు. లుక్ వైజ్ కొంచెం డిఫరెంట్ గా చేద్దామనేది హోల్ ఐడియా.



# శ్రీలీలపై ఫుల్ ఫోకస్.. అందుకేనా?

యంగ్ బ్యూటీ శ్రీలీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ, క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్లకు ఏ మాత్రం తీసిపోదు అన్నట్లుగా ఫేమ్ ను దక్కించుకుంది అమ్మడు. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కన్నడ మూవీ ద్వారా సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది. శ్రీలీల డెబ్యూ మూవీ కిస్ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన పెళ్లి సందD మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా యావరేజ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ శ్రీలీల తన అందం, అభినయంతో మంచి పేరు సంపాదించుకుంది. ఆ తర్వాత రవితేజ ధమాకా మూవీలో యాక్ట్ చేసి ఒక్కసారి లైమ్ లైట్ లోకి వచ్చేసింది. సెన్సేషనల్ హీరోయిన్ గా మారి.. టాలీవుడ్ లో ఓ రేంజ్ లో అవకాశాలు అందుకుంది. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా తొమ్మిది ఆఫర్లు కొట్టేసింది. కానీ ఆమె నటించిన సినిమాల్లో నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి మూవీ తప్ప మిగతా చిత్రాలు అన్నీ అంతగా మెప్పించలేకపోయాయి. దీంతో కాస్త స్లో అయిన శ్రీలీల.. ఇప్పుడు మళ్లీ ఫామ్ లోకి వచ్చేసి నాన్ స్టాప్ గా షూటింగ్స్ లో పాల్గొంటోంది. బాలీవుడ్, కోలీవుడ్ లో తన సత్తాను ప్రూవ్ చేసుకోవాలని చూస్తోంది. పాన్ ఇండియా లెవెల్ లో పేరు సంపాదించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. త్వరలోనే బీ టౌన్ లోకి అడుగుపెట్టనుంది. అయితే కొద్ది రోజులుగా నేషనల్ వైడ్ గా మీడియా దృష్టంతా శ్రీలీలపై పడ్డట్టు కనిపిస్తుంది. అందుకు కారణం తెలియకపోయినా.. ఫోకస్ పడిన విషయం మాత్రం నిజమనే చెప్పాలి. బాలీవుడ్ లోకి అమ్మడు ఎంట్రీ ఇవ్వనున్న నేపథ్యంలో ఇలా జరుగుతుందేమోనని కొందరు అంటున్నారు. బీ టౌన్ స్టార్, దేవర విలన్ సైఫ్ అలీ ఖాన్ వారసుడు ఇబ్రహీం అలీ ఖాన్ డెబ్యూ మూవీతో శ్రీలీల.. నార్త్ లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇబ్రహీం హీరోగా చేస్తున్న దిలేర్ మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతోంది. ఆ సినిమాలో హీరోయిన్ గా సౌత్ బ్యూటీ శ్రీలీలను ఫిక్స్ చేసినట్లు ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్మెంట్ రానుందని తెలుస్తోంది. హీరో వరుణ్ ధావన్ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. బల్వీందర్ సింగ్ జంజువా దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న చిత్రం మిట్టిలో శ్రీలీలను హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అక్టోబర్ నెలలో ఆ మూవీ పట్టాలెక్కనుందని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. మరి సౌత్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్న అమ్మడు.. నార్త్ లో ఎలా మెప్పిస్తుందో వేచి చూడాలి.

# 21న 'జర్నీ' రీ రిలీజ్



శర్వానంద్, అనన్య, జై, అంజలి ప్రధాన పాత్రల్లో వచ్చిన జర్నీ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో అందరికీ తెలుసు. తమిళ్ డబ్బింగ్ మూవీ గా తెలుగు ఆడియెన్స్ ముందుకు వచ్చింది. 2011 డిసెంబర్ 16న థియేటర్లలో రిలీజ్ అయి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. జర్నీ పాటలు అప్పటి కుర్రకారుని కట్టి పడేశాయి. రెండు ప్రేమ కథలు సమాంతరంగా చూపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు నాటి మ్యాజికల్ లవ్ స్టోరీని లక్ష్మీ నరసింహ మూవీస్ మళ్లీ తెరపైకి తీసుకొస్తోంది. అసలే టాలీవుడ్‌లో ప్రస్తుతం రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 21న జర్నీ మూవీని రీ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. దాదాపు పన్నెండేళ్ల తరువాత మళ్లీ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుప్రియ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సినిమా రీ రిలీజ్ కాబోతోంది. ఆల్రెడీ బుకింగ్స్ కూడా ఓపెన్ అయ్యాయి. హార్ట్ టచ్చింగ్ ఎమోషనల్ మూవీగా వచ్చిన జర్నీ మూవీ తెలుగులో భారీ బ్లాక్‌బాస్టర్ అయింది. మరి ఇప్పుడు ఈ సినిమా ఇప్పటి ఆడియెన్స్ ఎలా ఆకట్టుకుంటుందో.. అప్పటి ఆడియెన్స్‌కు ఎంతలా నోస్టాల్జిక్ ఫీలింగ్ ఇస్తుందో చూడాలి. ఆల్రెడీ బుకింగ్స్ జోరందుకున్నాయని బుక్ మై షో ట్రెండ్ చూస్తే తెలుస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.